

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 215 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 13 డిసెంబర్ 2025 | వెల : 4/-



### భూకంపాల నివారణ
## కోర్టు పనా?

- పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- భూకంపాల నష్టంపై దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- 'అందరినీ చంద్రుడిపైకి తరలించాలా?' అంటూ ఘాటుగా ప్రశ్నించిన ధర్మాసనం
- మన దేశాన్ని జపాన్‌తో పోల్చడం సరికాదని హితవు
- ప్రభుత్వ విధానాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన కోర్టు



## రాహుల్‌గాంధీ ఒక అబద్ధాల దుకాణం

- అధికార బీజేపీ విమర్శలు
- రాహుల్‌గాంధీ తనను తాను ఒక అబద్ధాల దుకాణంగా నిరూపించుకుంటున్నారు
- కాంగ్రెస్ తీరును ఎండగడుతుంటే కాంగ్రెస్ సభ్యులు బిత్తరపోయారు

### రాజకీయంలో
# అదే గేమ్ రూల్!
## రెండేళ్ల పాలన ప్రజా రంజకమేనా?

*తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఇందుకు అభినందనలు. అయితే, ఈ రెండేళ్ల పాలన ప్రజలను సంతృప్తి పరిచిందా? అనేది ఇది చర్చనీయాంశం. ప్రభుత్వం ఏవైనా కొన్ని హామీలను నెరవేర్చడం మరికొన్నింటిలో విఫలం కావడం సహజం. కాగా, మొత్తమ్మీద ప్రజలు ఏమనుకుంటున్నారు? అన్న విషయంపై ఎవరి అంచనాలు వారివి. రైతు రుణమాఫీ, కేసీఆర్ పథకం రైతుబంధు కొనసాగింపు, కౌలు రైతులకు వర్తింపు, ఎకరాకు రూ.15 వేలన్న హామీ, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక పథకం, మహాలక్ష్మి కింద మహిళలకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధాప్య ఫించన్ రూ.నాలుగు వేలకు పెంపు, విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలల హామీలేవీ అమలు కాలేదనే చెప్పాలి.*



3



### పల్లెల నుంచే కాంగ్రెస్‌కు
## కౌంట్ డౌన్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శం
- పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగింది
- తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారు

హైదరాబాద్

తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ - మిగతా3లో

## విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేం

- పండుగల సమయంలో టికెట్ల ధరల పెరుగుతాయి
- ఛార్జీలపై దేశవ్యాప్తంగా పరిమితి విధించడం ఆచరణాత్మకం కాదు
- నియంత్రణ లేని మార్కెట్ కారణంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది
- ఈ రంగం అభివృద్ధి చెందడానికి నియంత్రణ సడలింపులు జరిగాయి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



## పెరిగిన చలి.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్

- ఉత్తరాది నుంచి వీస్తున్న గాలులతో చలి తీవ్రత బాగా పెరిగింది
- పలు జిల్లాల్లో మరింత చలి తీవ్రత.. పొగ మంచు పెరిగే అవకాశం
- శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్

ఉత్తరాది నుంచి శీతల గాలులు వీస్తున్నా యి. దాంతో తెలంగాణలో చలి తీవ్రత పెరి గిందని హైదరబాద్‌లోని వాతావరణ కేంద్రం శుక్రవారం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్ర తలు పడిపోయినట్లు తెలిపింది. ఉత్తర, పశ్చమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని పేర్కొంది. శుక్ర, శనివారాల్లో శీతల, - మిగతా3లో



## వారికి కూడా అందుబాటులో

- కేంద్రం మార్గదర్శకాలు
- వినికిడి, దృష్టి లోపం ఉన్నవారికి కూడా అందుబాటులోకి ఓటీటీ కంటెంట్
- ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసిన కేంద్రం
- ఈ నిబంధనలను రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదన



### మరోసారి అన్నాహజారే
## నిరాహార దీక్ష

- జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడి
- లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం
- ప్రజా సంక్షేమానికి లోకాయుక్త ఎంతో కీలకమన్న అన్నాహజారే

# టికెట్ ఉన్న వారే మెస్సీ మ్యాచ్‌కు రండి

- డిస్ట్రిక్ట్ యాప్‌లో బుక్ చేసుకోండి
- హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు
- స్టేడియం ఆవరణంలో 2,500 మంది పోలీసులతో భద్రత
- మెస్సీతో 5 నిమిషాలు పాటు మ్యాచ్ ఆడనున్న సీఎం రేవంత్ రెడ్డి
- మహిళలు భద్రతకు షీటీమ్స్, యాంటీ ఈవ్ టీజింగ్ బృందాలు విధుల్లో ఉంటాయి



హైదరాబాద్

ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్ విజిట్ సందర్భంగా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెస్సీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇమేజ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మ్యాచ్ ఆడుతున్న నేపథ్యంలో స్టేడియం ఆవరణంలో 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. దీంతో ఆ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సుమారు 300 మంది ట్రాఫిక్ పోలీసులను నియమించారు. 1500 మంది లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు ఎస్బీ, సీసీస్, ఎస్వోటీ, ఆక్టోపస్ బలగాలను మోహరించనున్నారు. మెస్సీ ఈవెంట్ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్?బాబు పలు సూచనలు చేశారు. నేటి సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ ఈవెంట్?కు టికెట్లు ఉన్న వాళ్లే రావాలని అన్నారు. స్టేడియంకు వచ్చే వాళ్లు ఎవరైనా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. కార్లలో వచ్చే వారు సీట్లకు తగినంతమంది - మిగతా3లో

# విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేం

ఇటీవల ఇండిగో సంక్షోభం సమయంలో విమాన చార్జీలు విపరీతంగా పెరిగాయి. దాంతో కేంద్రం ప్రభుత్వం రంగంలోకి దిగి టికెట్ల ధరలపై పరిమితిని విధించింది. తాజాగా విమాన చార్జీల నియంత్రణపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. విమాన టికెట్ల ఛార్జీలను ఏడాది పొడువునా నియంత్రించలేమని పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. పండుగల సమయంలో టికెట్ల ధరల పెరుగుతాయని.. ఛార్జీలపై దేశవ్యాప్తంగా పరిమితి విధించడం ఆచరణాత్మకం కాదని తెలిపారు. నియంత్రణ లేని మార్కెట్ కారణంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ రంగం అభివృద్ధి చెందడానికి నియంత్రణ సడలింపులు జరిగాయన్న ఆయన.. అసాధారణ వృద్ధిని చూసిన ఇతర దేశాలు నియంత్రణ ఎత్తివేసిందన్నారు.



దాంతో మరిన్ని కంపెనీలు ఈ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహిస్తుందని చెప్పారు. మార్కెట్ డైనమిక్స్ ఆధారంగా ధరలుంటాయని.. అంతిమంగా ప్రయాణీకులు అతిపెద్ద లబ్ధిదారులుగా నిలుస్తారన్నారు. విమాన ఛార్జీలపై నియంత్రణ ఎత్తివేయాలని కోరుతూ ఓ సభ్యుడు ప్రైవేట్ మెంబర్ బిల్లుపై ఆయన స్పందించారు. నియంత్రణ సడలింపు ఆలోచన ఇప్పటికీ కొనసాగుతోందని.. మనం పౌర విమానయాన రంగాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, అతి ముఖ్యమైన అవసరం ఏమిటంటే.. మరిన్ని కంపెనీలు మార్కెట్లోకి ప్రవేశించగలిగేలా దానిపై నియంత్రణలు తొలగించడమే నన్నారు. మార్కెట్ నియంత్రణ సడలింపు ఉన్నప్పటికీ.. ప్రస్తుత రూపంలో ఉన్న విమాన చట్టం దుర్వినియోగం జరిగే అవకాశం ఉన్న అసాధారణ పరిస్థితులలో జోక్యం చేసుకుని పరిస్థితిని సరిదిద్దే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తుందని.. ఇందులో ప్రయాణీకుల నుంచి అసమంజసమైన ఛార్జీలను నివారించడానికి చార్జీలపై పరిమితిని నిర్ణయించడం సైతం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

# మరోసారి అన్నాహజారే నిరాహార దీక్ష

ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే (88) మరోసారి నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్‌సిద్ధిలో జనవరి 30న ఈ నిరసనను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి లోకాయుక్త ఎంతో ముఖ్యమైనదని, అయినప్పటికీ ప్రభుత్వం పదేపదే హామీలు ఇచ్చి విస్మరిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తాను చేపట్టబోయే ఈ దీక్ష ఆఖరి నిరసన అవుతుందేమోనని కూడా ఆయన పేర్కొన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని



డిమాండ్ చేస్తూ 2022లో అన్నాహజారే తన స్వగ్రామంలో నిరాహార దీక్ష చేపట్టారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో ఆయన దీక్షను విరమించారు. ఆ తర్వాత ఒక కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. అయితే ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోకాయుక్త చట్టం అమలుపై ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆయన విమర్శించారు. లోకాయుక్తను ఇప్పటికీ క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదో తనకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

# బీహార్‌లో ఎయిడ్స్ కలకలం

**పాట్నా :** సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం మనదేశంలో హెచ్ఐవి అధికంగా ఉండేది. సురక్షితం కానీ శృంగారంలో పాల్గొనడం వల్ల చాలామంది హెచ్ఐవి బారిన పడేవారు. ఈ వ్యాధి వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో ఐక్యరాజ్యసమితి హెచ్ఐవి మీద యుద్ధం ప్రకటించడంతో హెచ్ఐవి తగ్గుముఖం పట్టింది. ఇప్పటికి కూడా ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో హెచ్ఐవి కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇక మనదేశంలో చూసుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతూనే ఉన్నప్పటికీ.. ఒక రాష్ట్రంలో మాత్రం రికార్డు స్థాయిలో హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి.సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పోస్ట్ ప్రకారం.. మన దేశంలోని బీహార్ రాష్ట్రంలో ఓ జిల్లాలో 7,400 హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి. ఇందులో 400 మంది చిన్నారులు కూడా ఉండడం విశేషం. 7400 హెచ్ఐవి బాధితులలో 3,544 మంది మహిళలు, 2,733 మంది పురుషులు ఉన్నారు. సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన పోస్ట్ విపరీతంగా సర్కులేట్ అవుతున్న నేపథ్యంలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.. కొందరేమో ఒక మత ఆచారం ప్రకారం బీహార్ రాష్ట్రంలో నుదుటిమీద కత్తితో ఘాటు పెట్టుకుంటారని.. దీనివల్ల హెచ్ఐవి వ్యాప్తి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మరికొందరేమో ఈ వీడియో ఉత్తర ప్రదేశ్ లో తీసిందని.. దానిని అనవసరంగా బీహార్ రాష్ట్రానికి ఆపాదిస్తున్నారని వివరిస్తున్నారు.వాస్తవానికి హెచ్ఐవి వ్యాప్తి అనేది కొంతకాలంగా మన దేశంలో తగ్గుముఖం పట్టింది. ఈ వ్యాధి పై ప్రభుత్వం విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తోంది. మరోవైపు శృంగారం లో పాల్గొనేటప్పుడు చాలామంది రక్షణ విధానాలను పాటిస్తున్నారు. అందువల్ల హెచ్ఐవి వ్యాప్తి చాలావరకు



తగ్గిపోయింది. అయితే సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న పోస్ట్ ప్రకారం బీహార్ రాష్ట్రంలో ఈ వ్యాధి తీవ్రంగా ఉందని తెలుస్తోంది. అయితే దీనిపై ఇంతవరకు బీహార్ ప్రభుత్వం గానీ.. అక్కడి అధికారులు గాని ఎటువంటి అఫీషియల్ నోట్ విడుదల చేయలేదు.బీహార్ రాష్ట్రం పరువు తీయడానికే కొంతమంది ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో తమ రాష్ట్రం మీద లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని.. ఇది సరైన విధానం కాదని చెబుతున్నారు. బీహార్ వెనుకబడిన రాష్ట్రం అయినప్పటికీ.. ఇక్కడి ప్రజలమైన తాము అడ్డగోలు పనులు చేయమని చెప్తున్నారు. ప్రభుత్వం మాకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని.. చివరి కి శృంగారం జరిపే విషయంలో కూడా తమకు ఒక అవగాహన ఉందని అక్కడి ప్రజలు అంటున్నారు.బీహార్ రాష్ట్రం కొన్ని రంగాలలో వెనుకబడిపోయినప్పటికీ మిగతా వాటిల్లో అంత అడ్డగోలుగా లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. అడ్డగోలు రోగాలను తెచ్చుకోవడానికి తాము సిద్ధంగా లేమని.. తాము నాగరికులమని.. అనాగరిక జీవితం గడిపే దౌర్భాగ్యం మాకు లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తమమీద ఆరోపణలు చేసేవారు.. మరొకసారి పునరాలోచన చేసుకోవాలని బీహార్ ప్రజలు సూచిస్తున్నారు.

# ఈ-సిగరేట్ వ్యవహారం.. టీఎంసీపై ఫిర్యాదు చేసిన బీజేపీ ఎంపీ

పార్లమెంట్ సమావేశాల్లో ఈ-సిగరెట్ వ్యవహారం దుమారం రేపింది. లోక్‌సభలో టీఎంసీ ఎంపీ ఈ-సిగరెట్ తాగారని బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. తాజాగా ఈ వివాదం కొత్త మలుపు తీసుకున్నది. టీఎంసీపై అనురాగ్ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశారు. టీఎంసీ ఎంపీ పార్లమెంటరీ రూల్స్‌ను, చట్టాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఈ-సిగరెట్లపై కొనసాగుతున్న వివాదం మధ్య.. గురువారం పార్లమెంట్ ఆవరణలో టీఎంసీ సీనియర్ ఎంపీ సౌగతా రాయ్ ధూమపానం చేస్తూ కనిపించారని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. దేశంలో చాలాకాలంగా వాటిపై నిషేధం అమలులో ఉందని.. టీఎంసీ ఎంపీ అనుమతి తీసుకున్నారా? అని స్పీకర్‌ను అడగ్గా.. లేదని ఓం బిర్లా సమాధానం ఇచ్చారు. కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, గజేంద్ర సింగ్ సైతం అనురాగ్ ఠాకూర్‌కు మద్దతు



తెలుపుతూ.. ఎంపీపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సౌగతా రాయ్ స్పందిస్తూ సిగరేట్ బయట తాగొచ్చని సౌగతా రాయ్ పేర్కొనగా గజేంద్ర సింగ్ జోక్యం చేసుకొని.. 'ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నావ్. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం శిక్షార్హమైన నేరం. ఒక ఎంపీగా ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో ఆలోచించాలి' అన్నారు. అయితే, 2019లో ఈ-సిగరేట్లను నిషేధించారని, పార్లమెంట్ ఆవరణలో ఎంపీ వాటిని ఉపయోగిస్తే అది సభ గౌరవానికి అవమానమని కేంద్రమంత్రులు పేర్కొన్నారు. అయితే, టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ఇది చిన్న విషయమంటూ తోసిపుచ్చారు. ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దని కోరారు. తాను సభలో లేనని.. ఎవరు ఫిర్యాదు చేశారో తనకు తెలియదన్నారు. ఇది స్పీకర్‌కు సంబంధించిన విషయమన్నారు. పార్లమెంట్ వెలుపల ధూమపానం వెలుపల ధూమపానం అనుమతి ఉంటుందని.. లోపల కాదని రాయ్ స్పష్టం చేశారు. టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ ఈ విషయంలో బీజేపీ ఆరోపణలను మండిపడ్డారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో వందలాది మంది ఎంపీలు ధూమపానం చేస్తున్నారని ఆజాద్ విమర్శించారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనురాగ్ ఠాకూర్ టీఎంసీ ఎంపీపై ఆరోపణలు చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి దర్యాప్తుకు ఆదేశించాలని ఠాకూర్ స్పీకర్ ఓం బిర్లాను కోరారు. నిబంధనల ఉల్లంఘనను సహించబోమని, సభ నిబంధనల ప్రకారం దర్యాప్తు నిర్వహిస్తామని స్పీకర్ ఆయనకు హామీ ఇచ్చారు.

## భూకంపాల నివారణ కోర్టు పనా?




భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తూ, "అయితే ఇప్పుడు ప్రతి ఒక్కరినీ చంద్రుడిపైకి తరలించాలా?... అయినా భూకంపాల నివారణ కోర్టు పనా?" అని ఘాటుగా వ్యాఖ్యానించింది. భారత్‌లో సుమారు 75 శాతం మంది ప్రజలు భూకంపాలు సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారి భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జపాన్‌లో భూకంపాలు వచ్చినా అక్కడి ఆధునిక సాంకేతికత, పటిష్టమైన భవన నిర్మాణాల వల్ల నష్టం తక్కువగా ఉంటుందని పిటిషన్‌లో ప్రస్తావించారు. అదే తరహాలో ఇక్కడ కూడా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు నిర్వహణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వాదనలను తోసిపుచ్చింది. "మన దేశ పరిస్థితులను జపాన్‌తో ఎలా పోలుస్తారు? అలా పోల్చాలంటే ముందు మన దేశంలోకి అగ్నిపర్వతాలను తీసుకురావాలి. భూకంపాల నష్టాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాల్సింది ప్రభుత్వం... న్యాయస్థానం కాదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెబుతూ పిటిషన్‌ను కొట్టివేసింది. హిమాలయాల కారణంగా భారతదేశం కూడా భూకంప ప్రభావిత దేశమని, ప్రమాదకర ప్రాంతాల్లో భవన నిర్మాణ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు ఎప్పటినుంచో సూచిస్తున్నారు.

## రాహుల్‌గాంధీ ఒక అబద్ధాల దుకాణం



లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన రాహుల్‌గాంధీపై అధికార బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. రాహుల్‌గాంధీని ఒక అబద్ధాల దుకాణంగా అభివర్ణించింది. రాహుల్ గాంధీ తనను తాను ఒక అబద్ధాల దుకాణంగా నిరూపించుకుంటున్నారని వ్యాఖ్యానించింది. లోక్‌సభలో వందేమాతరంపై, ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతుంటే ప్రతిపక్షం తేలిపోయిందని విమర్శించింది. కాంగ్రెస్ తీరును ఎండగడుతుంటే కాంగ్రెస్ సభ్యులు బిత్తరపోయారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ శుక్లా ఎద్దేవా చేశారు. వందేమాతరంపై, ఎన్నికల సంస్కరణలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చల సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు అద్భుత ప్రదర్శన కబరిచారన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై శుక్లా స్పందించారు. ప్రతిపక్ష సభ్యులు చర్చలో తేలిపోయారని పేర్కొన్నారు.

## వారికి కూడా అందుబాటులో ఓటీటీ కంటెంట్




ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు అందిస్తున్న ఆడియో, వీడియో కంటెంట్‌ను వినికిడి, దృష్టి లోపం ఉన్నవారికి కూడా అందుబాటులోకి తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ నేడు రాజ్యసభకు వెల్లడించారు. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో కంటెంట్ అందుబాటు'కు సంబంధించి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ ఏడాది అక్టోబర్ 7న ప్రజాభిప్రాయం కోసం ఈ ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిబంధనలను రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, వికలాంగుల హక్కులపై ఐక్యరాజ్యసమితి ఒప్పందం, వికలాంగుల హక్కుల చట్టం-2016, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్-2021 కింద ఉన్న నైతిక నియమావళిని దృష్టిలో ఉంచుకుని ఈ మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి వివరించారు. గతంలో 2019 సెప్టెంబర్ 11న వినికిడి లోపం ఉన్నవారి కోసం టెలివిజన్ కార్యక్రమాల్లో కూడా ఇలాంటి ప్రమాణాలను జారీ చేసిన విషయాన్ని మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది. భారత మీడియా, వినోద పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక నివేదిక ప్రకారం, 2024లో 32.2 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత మీడియా మార్కెట్, 2029 నాటికి 7.8 శాతం వార్షిక వృద్ధి రేటుతో 47.2 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఓటీటీ స్ట్రీమింగ్ ఆదాయం కూడా 2024లో 2.27 బిలియన్ డాలర్ల నుంచి 2029 నాటికి 3.47 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని పీడబ్ల్యూసీ ఇండియా నివేదిక పేర్కొంది.

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు..

## జనగణనకు నిధుల కేటాయింపు



ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ శుక్రవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి. బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా భారత్-ఒమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు, బీమా రంగంలో ఫుల్ ఎఫ్‌డీఐలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా జనగణనతోపాటే కులగణనను కూడా కేంద్రం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అయితే వ్యక్తుల కులం వివరాలు దాచి ఉంచుకునే అవకాశం పౌరులకు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. డిజిటల్ డాటాలో పౌరులు తమ వ్యక్తిగత వివరాలను హైడ్ చేసుకుంటే ఎవరికీ కనిపించవని, కేవలం ప్రాథమిక సమాచారం మాత్రమే కనిపిస్తుందని స్పష్టం చేశారు.

# రాజకీయంలో అదే గేమ్ రూల్!

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఇందుకు అభినందనలు. అయితే, ఈ రెండేళ్ల పాలన ప్రజలను సంతృప్తి పరిచిందా? అనేది ఇది చర్చనీయాంశం. ప్రభుత్వం ఏవైనా కొన్ని హామీలను నెరవేర్చడం మరికొన్నింటిలో విఫలం కావడం సహజం. కాగా, మొత్తమ్మీద ప్రజలు ఏమనుకుంటు న్నారు? అన్న విషయంపై ఎవరి అంచనాలు వారివి. రేవంత్ ప్రభుత్వ పాలన రెండు అడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కు అనే చందంగా ఉందన్న అభిప్రాయం కలుగుతోంది. ఏదో చేయాలన్న తాపత్రయం, కొన్ని చేయలేక సతమతమవడం, ఆపైన బుకాయింపు, ప్రచారంతో జనాన్ని మాయ చేయాలన్న ప్రయత్నం కనిపిస్తాయి. కొన్ని విషయాలలో రేవంత్ గురువు చంద్రబాబు బాటలోనే అతిశయోక్తులు మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది.

ఓటుకు నోటు కేసు తర్వాత తెలంగాణలో తెలుగుదేశం పార్టీ క్షీణించుకుపోయిన నేపథ్యంలో రేవంత్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌లో చేరారు. తదుపరి పీసీసీ అధ్యక్ష స్థాయికి ఎదిగి అప్పటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసరడం ఆయన రాజకీయ జీవితంలో పెద్ద మలుపు. ఆ దూకుడే రేవంత్ కలిసివచ్చిందని చాలా మంది నమ్ముతారు. సీఎం అయిన తర్వాత కూడా అదే పంథా కొనసాగించాలని చూస్తున్నప్పటికీ అన్నిసార్లు కలిసి వస్తున్నట్లు అనిపించదు. ఎన్నికల సమయంలో రేవంత్ ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని, చట్టబద్ధత తెస్తామని ప్రచారం చేశారు. అయితే, వీటిల్లో ఒక్క మహిళలకు ఉచిత బస్సు ?ప్రయాణం మినహా మిగిలిన వాటినేవీ పూర్తిగా నెరవేర్చినట్లు కనపడదు. రైతు రుణమాఫీ, కేసీఆర్ పథకం రైతుబంధు కొనసాగింపు, కౌలు రైతులకు వర్తింపు, ఎకరాకు రూ.15 వేలన్న హామీ, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక పథకం, మహాలక్ష్మి కింద మహిళలకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధాప్య ఫించన్ రూ.నాలుగు వేలకు పెంపు, విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలల హామీలేవీ అమలు కాలేదనే చెప్పాలి.

తెలంగాణకు తలమానికమైన హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణలు, కబ్జా వంటివాటికి దూరంగా ఉంచాలన్న ప్రయత్నం బాగానే ఉంది. హైడ్రా ద్వారా చెరువుల గర్భాలలో ఉన్న నిర్మాణాలను కూల్చారు. కానీ, ఈ సందర్భంలో పేద, మధ్యతరగతి వర్గాలకు తీరని నష్టం జరిగింది. వారు అప్పో, సప్పో చేసి కొనుగోలు చేసిన అపార్టుమెంట్లు, విల్లాలు తమ కళ్లెదుటే కూలిపోవడం చూసి తట్టుకోలేకపోయారు. అన్ని అనుమతులు ఉన్నాయన్న భావనతో వారు కొనుగోలు చేస్తే అవి చెరువు గర్భంలో ఉన్నాయంటూ హైడ్రా పలు చోట్ల కూల్చివేసింది. భారీ వర్షాలు పడినప్పుడు వరదలు రాకుండా చూడాలన్న ఉద్దేశం మంచిదైనా ఆచరణలో గందరగోళం వల్ల ప్రభుత్వానికి ప్రజలలో చెడ్డ పేరు రావడానికి ఆస్కారం కలిగింది. అదే సమయంలో పరపతి, సంపన్నుల ఆక్రమణల జోలికి పెద్దగా వెళ్లలేదన్న విమర్శలు వచ్చాయి. కొన్నిచోట్ల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకే నిర్మాణాలు కూల్చారు. హైదరాబాద్‌లో కొన్ని వేల కోట్ల ప్రభుత్వ భూములను రక్షించినట్లు హైడ్రా అధికారి రంగనాథ్ చెబుతున్నారు.

మూసీ సుందరీకరణ స్కీమ్ అమలుకు హడావుడి చేశారు కానీ, అక్కడ నివసించే పేద వర్గాల నిరసన, రాజకీయ పక్షాల ఆందోళనల నేపథ్యంలో అది ముందుకు సాగడం కష్టంగా మారింది. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ లావాదేవీలు తగ్గడానికి హైడ్రా యాక్టివిటీ కూడా కొంత కారణం అన్న భావన ఏర్పడింది. అయినా ఓవరాల్ ఎకానమీ వల్ల రియల్ ఎస్టేట్ కొంత తగ్గి ఉండవచ్చని, కానీ తిరిగి బాగానే పుంజుకుంటోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దానికి తగినట్లే కోకాపేట వైపు ఎకరా రూ.150 కోట్ల నుంచి రూ.175 కోట్ల వరకు వేలంలో అమ్ముడుపోవడం సంచలనంగా ఉంది. అయినా మధ్య తరగతి నుంచి ఇళ్లు, స్థలాల కొనుగోళ్లు, అమ్మకాలు పెరగనంత వరకు ఈ రంగం స్తబ్ధతగా ఉంటుంది. ఫ్యూచర్ సిటీ ప్రమోషన్ కోసం రేవంత్ ప్రభుత్వం భారీ ఎత్తున గ్లోబల్ సమ్మిట్ నిర్వహించారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించినా వారు రాలేదు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా ఆహ్వానం పంపించారు. కానీ, ఎవరూ రాలేదు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివకుమార్ మాత్రం వచ్చి వెళ్లారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై ఏపీలో మాదిరి అంకెల గారడీ మరీ ఎక్కువ చేసినట్లు అనిపించలేదు. పరిశ్రమల భూములను ఇతర అవసరాలకు వియోగించడానికి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి. కేవలం రిజిస్టర్డ్ విలువలో 30 శాతానికే పరిశ్రమల వారికి ఆ భూములు ఇవ్వాలన్న ప్రతిపాదనతో లక్షల కోట్ల స్కామ్ జరుగుతుందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. నగరంలో కాలుష్యం సమస్య నివారించడానికి తమ ప్రయత్నమన్నది రేవంత్ వాదనగా ఉంది. ఈ స్కీమ్ అమలు వల్ల ప్రభుత్వానికి కొంత మేర నిధులు సమకూరవచ్చు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వ రుణాలపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసేది. కానీ, ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే బాటలో ఉంది. గత ఆరు నెలల్లో నిర్దిష్ట రుణాలకన్నా 190 శాతం అధికంగా అప్పులు తీసుకున్నట్లు కొద్ది రోజుల క్రితం ఆంగ్ల పత్రికలలో కథనం వచ్చింది. ప్రభుత్వంలో అవినీతిపై కూడా పలు విమర్శలు ఉన్నాయి. కాళేశ్వరం, ఈ-ఫార్ములా రేస్ వ్యవహారాలలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లను ఇరుకున పెట్టడానికి ప్రయత్నించారు కానీ, ఎందువల్లో కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపిస్తుంది. ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చినా, తొలుత చూపిన శ్రద్ధ ఇప్పుడు కనిపించకపోవడంతో జనం కూడా పెద్దగా రావడం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ స్థాయిలో వీక్‌గా ఉండడం రేవంత్‌కు ప్లస్ పాయింట్‌గా ఉంది. దానికి తోడు జూబ్లిహిల్స్ ఉప ఎన్నికను సవాల్‌గా తీసుకుని కాంగ్రెస్‌ను రేవంత్ గెలిపించారు. కాంగ్రెస్‌పై ప్రజలలో వ్యతిరేకత లేదని అనడానికి ఇది రుజువుగా తీసుకోరాదు. కాకపోతే తాత్కాలికంగా ఉపశమనంగా కనిపిస్తుంది. ఈ మూడేళ్లలో రేవంత్ జాగ్రత్తలు తీసుకుని ప్రజలలో ప్రభుత్వ ఇమేజీని పెంచుకోవడానికి గట్టి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఇదే సమయంలో రేవంత్ ప్రకటనలు మరీ అతిగా ఉండకుండా ఉంటే మంచిది. ప్రపంచంలోనే ఆదర్శంగా తెలంగాణను తయారు చేస్తున్నామని, తెలంగాణ రైజింగ్ అన్ స్టాపబుల్ అని, అభివృద్ధి కోసం ప్యూర్, క్యూర్, రేర్, దేశానికి తెలంగాణనే రోల్ మోడల్, ఢిల్లీకి నొయిడా-తెలంగాణకు కొడంగల్, అంతర్జాతీయ స్థాయికి లగచర్ల పారిశ్రామికవాడ, వచ్చే పదేళ్లలో తెలంగాణ ప్రపంచంలోనే టాప్.. ఇలాంటివి ఎన్నికల సమయంలో ఇచ్చే నినాదాలుగా కనిపిస్తాయి. కానీ, మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి ఇవే కాంగ్రెస్‌కు, రేవంత్‌కు ప్రశ్నలుగా ఎదురవుతాయి. రేవంత్ ఒక నిజం చెప్పారు. కాళ్లలో కట్టెలు పెట్టడం-రాజకీయాలలో గేమ్ రూల్ అని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ ఆ వ్యూహాన్నే అమలు చేసి ఉండవచ్చు. ఇప్పుడు తనకు కూడా అదే సమస్య అవుతుందన్న అనుమానం ఉండవచ్చు. కాళ్లలో కట్టెలు పెట్టే అవకాశం లేకుండా చేసుకుని రేవంత్ ముందుకు వెళ్లగలుగుతారా? అన్నది కాలమే చెప్పాలి.

# ఫ్యూచర్ సిటీకి విపరీతమైన క్రేజ్



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ.. దేశంలో మరే ఇతర కొత్త నగర నిర్మాణానికి దక్కని అరుదైన ప్రాముఖ్యతను దక్కించుకుంది. 13,500 ఎకరాల్లో సువిశాలంగా రూపుదిద్దుకోనున్న ఈ నగరం, కేవలం రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయంతోనే ప్రపంచ పారిశ్రామిక పటంలో కీలక గమ్యస్థానంగా నిలిచింది. ఈ సమ్మిట్‌లో 44 దేశాల ప్రతినిధులు హాజరు కావడం, రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరగడం ఫ్యూచర్ సిటీ పట్ల ఇన్వెస్టర్ల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.దేశంలో ఇప్పటికే అనేక స్మార్ట్ సిటీలు, కొత్త నగరాల నిర్మాణ ప్రతిపాదనలు దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం అనేది సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికత, కార్యాచరణ వేగానికి నిదర్శనం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమ్మిట్ ముగిసిన వెంటనే ఫ్యూచర్ సిటీ కార్యరూపం దాల్చడానికి మార్గం సుగమమైంది. మౌలిక సదుపాయాలు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్,డ్రోన్లు, ఎంటర్టైన్మెంట్, డిఫెన్స్, ఏఐ వంటి రంగాలకు లక్షల కోట్ల పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని నివాస కేంద్రంగా, వ్యాపార ? పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.భారత్ ఫ్యూచర్ సిటీ నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరు విభాగాలుగా నిర్మించనున్నారు. ముఖ్యమైన నిర్మాణ ప్రక్రియలో భాగంగా డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయించారు, వచ్చే ఫిబ్రవరి చివరిలో నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇక మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు మొదలవుతాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు ఈ 13,500 ఎకరాల నగరాన్ని జీరో కార్బన్ సిటీగా రూపొందించే లక్ష్యంతో.. నగరం అంతటా అర్బన్ ఫారెస్ట్‌లు, రెయిన్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో పరిశోధన, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఇక్కడ ఉంటాయి. ఈ నగరం సమగ్ర జీవన కేంద్రంగా ఉండనుంది. ఇక్కడ 13 లక్షల మందికి ఉద్యోగాలు, 9 లక్షల జనాభా కోసం నివాస సముదాయాలు ఏర్పాటవుతాయి. అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ వంతారతో వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, రేసింగ్ ట్రాక్‌లు వంటి వినోద, క్రీడా సౌకర్యాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అద్భుతమైన మౌలిక వసతులు, అత్యాధునిక రవాణా వ్యవస్థలతో ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలవనుంది. సమ్మిట్ విజయం తర్వాత దేశంలో ఏ కొత్త నగరానికి దక్కని ప్రాముఖ్యత ఈ ప్రాజెక్ట్‌కు దక్కింది. ఇది తెలంగాణ విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# వివాదంలో దువ్వాడ శ్రీనివాస్ జంట

**హైదరాబాద్ :** లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పార్టీపై పోలీసులు దాడి చేశారని సమాచారం. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని, తన పాపులారిటీని మరింత పెంచుకుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్ , మాధురిలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకుంటున్నారనే సమాచారంతో.. ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ గురువారం రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యంతో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్‌ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా (ఎమ్మెల్సీగా) పనిచేస్తున్నారు. 2024లో ఆయన తన కుటుంబాన్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితో కలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళు తున్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ, మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

## పెరిగిన చలి.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్

-మొదటిపేజీ తరువాయి

అతిశీతల గాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది.

దాంతో ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.

ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్..

ఈ రోజు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

డిసెంబర్ 13వ తేదీ అంటే.. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

డిసెంబర్ 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. పదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## టికెట్ ఉన్న వారే మెస్సీ మ్యాచ్‌కు రండి

-మొదటిపేజీ తరువాయి

రావాలన్నారు. పార్కింగ్?కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. గేట్ నంబరు 1 నుంచి ప్లేయర్లు, వీవీఐపీలకు ఎంట్రీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌కు ఇతర దేశాల నుంచి వచ్చే వారూ ఉంటారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రేక్షకులు క్రమశిక్షణ ఉండాలని సీపీ విజ్ఞప్తి చేశారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్?లతో పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. రాచకొండ కమిషనరేట్?లోని కమండ్ కంట్రోల్ సెంటర్?తో పాటు ఐసీసీసీ నుంచి కూడా మానిటర్ చేస్తామని వెల్లడించారు.

### స్టేడియం వద్ద మూడంచెల భద్రత

మహిళలు భద్రతకు షీటీమ్స్, యాంటీ ఈవ్ టీజింగ్ బృందాలు విధుల్లో ఉంటాయని తెలిపారు. సర్వేలెన్స్ కోసం ప్రత్యేక వాహనాలు ఉంటాయన్నారు. టికెట్లు ఫిజికల్?గా ఉండవు, డిజిటల్ టికెట్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇక్కడ నెటవర్క్ ఇష్యూ రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. టికెట్లు తీసుకున్న వారు సాయంత్రం 3 గంటలకు ముందే స్టేడియంకి రావాలన్నారు. టికెట్లు లేని వాళ్ళు స్టేడియంకి రావొద్దని అన్నారు. స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇలాంటి ఈవెంట్లు హైదరాబాద్ ఇమేజ్?ను ఇంకాస్త పెంచుతాయని అన్నారు. పిచ్?కి ఏలాంటి ఇబ్బంది లేకుండా హెచ్?సీఏ ఏర్పాట్లు చేస్తుందని పేర్కొన్నారు.

### 5 నిమిషాల పాటు సీఎం రేవంత్ రెడ్డితో

టికెట్లు భౌతికంగా ఎక్కడా ఇవ్వట్లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మ్యాచ్?కు సుమారు 25వేల మంది హాజరవుతారని అంచనాతో ఉన్నామన్నారు. ఈ మ్యాచ్ 20 నిమిషాల పాటు జరుగుతుందని పేర్కొన్నారు. మెస్సీ 5 నిమిషాలు పాటు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మ్యాచ్? ఆడతారు.

“టికెట్లు భౌతికంగా ఎక్కడ కూడా ఇవ్వటం లేదు. డిస్ట్రిక్ట్ యాప్?లో టికెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ మ్యాచ్?కు సుమారు 25వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నాం. ఈ మ్యాచ్ 20 నిమిషాల పాటు జరుగుతుంది. మెస్సీ 5 నిమిషాలు పాటు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మ్యాచ్? ఆడతారు. దానికంటే ముందు మ్యూజికల్ ఈవెంట్ ఉంటుంది.” - అనంతమ్, నిర్వాహకులు

## శ్రవణ్ సాయి కేసులో ఏం జరిగింది

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం నుంచి కాకాని శ్రవణ్ సాయి (19) ఘటన తీవ్రస్థాయిలో సంచలనం కలిగిస్తోంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన శ్రావణ్ సాయి హైదరాబాదులోని మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలో సెయింట్ పీటర్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ చదువుతున్నాడు.శ్రావణ్ సాయి మంగళవారం తన ప్రియురాలు ఇంటికి వెళ్లిన కొద్ది గంటలకే హైదరాబాదు నగరంలో అనుమానాస్పద స్థితిలో మరణించినట్టు తెలుస్తోంది. అతడి ప్రియురాలి కుటుంబ సభ్యులు కొట్టి చంపారని మీడియాలో వార్తలు వస్తున్నాయి. శ్రవణ్ ను నిర్బంధించారని.. అతనిపై దారుణంగా దాడి చేశారని.. అందువల్లే అతడు చనిపోయాడని శ్రావణ్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆ యువతితో ఉన్న అనుబంధం రెండు కుటుంబాలకు తెలుసని.. వారిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని రెండు కుటుంబాలకు చెందిన సభ్యులు వ్యతిరేకించాలని పోలీసులు అంటున్నారు.శ్రవణ్ కుత్బుల్లాపూర్ లోని ఓ భవనంలో అద్దెకు ఉంటున్నాడు. శ్రవణ్ పదో తరగతి కూకట్పల్లిలోని ప్రగతి నగర్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శ్రావణ్ చదువుకున్నాడు. అతడు పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు ఆ బాలిక కూడా అక్కడే చదువుకునేది. ఆ బాలిక అమీన్పూర్ పట్టణంలోని బీరంగూడ సృజన లక్ష్మి నగర్ లో నివాసం ఉండేది. పదవ తరగతి చదువుతున్నప్పుడే వారిద్దరి మధ్య స్నేహం మొదలైంది. అది కాస్త ప్రేమగా మారింది. వాస్తవానికి వారిద్దరూ బీటెక్ వేరువేరు కాలేజీల్లో చదువుతున్నప్పటికీ.. తరచుగా కలుసుకునేవారని తెలుస్తోంది.ఇరు కుటుంబాల వారికి వారిద్దరి మధ్య అనుబంధం తెలుసు కాబట్టి.. శ్రవణ్ ను అమ్మాయి తరఫున బంధువులు హెచ్చరించారు. ఇద్దరు దూరం పాటించాలని సూచించారు. అయితే మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో శ్రావణ్ ఆ అమ్మాయి ఇంటికి వెళ్ళాడు. అక్కడ గొడవ జరిగింది. గొడవ జరుగుతున్నప్పుడు ఆ అమ్మాయి చేయి విరిగిందని తెలుస్తోంది.

# సంపాదకీయం

## ఇండిగో గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు

ఇటీవల ఇండిగో విమానాల సంఘటన భారతదేశంలో ప్రపంచీకరణ, పెట్టుబడిదారీ వర్గం పాలక వ్యవస్థల పనితీరుపై అనేక ప్రశ్నలను మరోసారి లేవనెత్తింది. గత దశాబ్దాలలో ప్రయాణీకులు ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదు. లగేజీ కౌంటర్లలో లగేజీని అప్పగించిన తర్వాత కూడా ఫ్లైట్లు రద్దు కావడం, ఆపై ప్రయాణీకు లకు తమ లగేజీ దొరక్కపోవడం లాంటి సంఘటనలు ప్రజలకు నోట్ల రద్దు నాటి అస్తవ్యస్తతను మరోసారి గుర్తు చేశాయి. ఎక్కడి వారు అక్కడే గప్చుప్ అయ్యే పరిస్థితి దాపురించింది. ఇది కేవలం ఒక్క విమాన సంస్థ వైఫల్యం అని గానీ, ప్రస్తుత పాలకవర్గం గత విధానాలపై నింద వేసి తప్పించుకు నేంత తేలికైన సమస్య కాదు. ఒక్క నవంబర్లోనే దాదాపు 900 కంటే ఎక్కువ విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఆ తర్వాత డిసెంబర్ 6న 1600 ఫ్లైట్లు, డిసెంబర్ 7న 850 ఫ్లైట్లను రద్దు చేయడం చూస్తే, ఇంతటి అధిక స్థాయిలో సర్వీస్ లోపాలు, నియంత్రణలో వైఫల్యాలు భారత ప్రజలు గతంలో ఎప్పుడూ విన్నది లేదు. సాధారణ ప్రజలు, మధ్యతరగతి ఇప్పటికే భారతీయ రైల్వేలపై ఆశలు వదులుకున్నారు. గత బాలసోర్ రైలు సంఘటన గాయం ఇంకా ప్రజల జ్ఞాపకాల నుండి చెరిగి పోలేదు. రైల్వే సేవలలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత దిగువ స్థాయిలో ఉన్నాయనేది ప్రయాణీకులందరికీ అనుభ వమే. ఒక్కొక్క సేవను కార్పొరేట్ కాంట్రాక్టుల గుప్పెట్లో పెట్టిన తర్వాత రైల్వే సేవలు మరింత దారుణంగా మారి పోయాయి. రైలు బోగీల్లో కంపుకొట్టే దుర్గంధాన్ని భరించక తప్పని పరిస్థితి. దానికి తోడు గంటల కొద్దీ రైళ్ల ఆలస్యం వర్ణనాతీతం. తక్కువ జీతాలు తెచ్చుకునే కార్మికులకు రైల్వే తప్ప మరో మార్గం లేదు.. ఈ విపత్కర సంధి దశలో మధ్యతరగతి ప్రజలు, కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చి అయినా సరే, విమాన సేవల్ని కొనుగోలు చేయాలని ఆశించారు. ఒకప్పుడు ధనిక వర్గానికి మాత్రమే పరిమితమైన విమాన ప్రయాణాన్ని, ఇండిగో వంటి కంపెనీలు చవకగా అందించడంతో, రైల్వేలపై అసంతృప్తితో ఉన్న మధ్యతరగతి వర్గం విమానాలపై ఆధారపడటం మొదలుపెట్టింది. సరిగ్గా ఇదే సమయంలో, ఇలాంటి వర్గంతో భారతదేశంలో వ్యాపారం చేసి భారీ లాభాలను ఆర్జించవచ్చని భావించిన ఇండిగోకు మార్గం సుగమం అయింది. ఈ రెండు అంశాలు కలసి ఇండిగోకు గోల్డెన్ ఏజ్ను అందించాయి.. 1990లో ప్రారంభమైన ప్రపంచీకరణతో, పాలకవర్గాలు దేశ ఆర్థిక విధానాలను పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మార్చడం మొదలుపెట్టాయి. ఇటీవల అది వేగం అందుకుంది. ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగించిందనే చర్చ కొనసాగుతుంది. అయితే ఎల్ఐసీ ఆ విమర్శను తిప్పి కొట్టినప్పటికీ, ప్రజల మెదళ్లలో సందేహాలు లేకపోలేదు. జియో ఉచిత సేవలతో టెలిఫోన్ రంగం ఒకటి రెండు సంస్థల చేతుల్లోకి వెళ్లినట్టుగానే, 'పెద్ద చేప చిన్న చేపను తినేసే' గుత్తాధిపత్యం ప్రతి రంగంలోనూ మొదలైంది. చివరకు లేబర్ కోడ్లలో మార్పులతో మొత్తం పారిశ్రామిక వాతావరణం కూడా పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మారబోతోంది. శ్రమ దోపిడీ ఏ స్థాయిలో కొనసాగించినా సరే, శ్రామికుడిని 12 గంటలు పని స్థలాల్లో పనిచేయించినా సరే సమ్మెలను అంగీకరించేది లేదనే పరిస్థితి మెల్లమెల్లగా శిలాశాసనం కాబోతుందా? అనే ప్రశ్న కార్మికుల్లో మెదులుతూనే ఉంది.. నేడు విమాన సేవల్లో దాదాపు 60 శాతం మార్కెట్ను ఒక్క ఇండిగో ఆక్రమించింది. విరామం లేకుండా రైళ్లను నడిపే పైలట్ల మాదిరిగానే, లాభాల వేటలో విమాన సర్వీస్ల లో కూడా పైలట్లకు సరైన విరామం కలిగించకుండా కార్పొరేట్లు సేవలందిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రభుత్వ సంస్థలు పైలట్లకు సరైన విరామం కలిగించడానికీ, ఇతర సేవల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు చేయడానికీ ప్రయత్నించడం హర్షించదగ్గ విషయం. అయితే, ఈ మార్పులకై కంపెనీలకు సంవత్సరం కంటే ఎక్కువ సమయం ఇచ్చినప్పటికీ, వారు ఆ సర్వీసులను అందించలేకపోవడం, దాంతో పాటు బుకింగ్లను తీసుకుంటూ ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం సమంజసం కాదు. సర్వీస్ అందించలేని పరిస్థితుల్లో బుకింగ్లను తీసుకోకూడదు. ఒకవేళ తీసుకున్నా, కనీసం రెండు రోజుల ముందు అయినా సరే రద్దు వార్తలను ప్రయాణికులకు అందించి ఉంటే, ఎయిర్పోర్ట్లో లగేజీలు జమ అయిన తర్వాత ఫ్లైట్లు అందకపోయే దారుణమైన పరిస్థితి తప్పేది. ధనవంతులు, మధ్యతరగతి వర్గం ప్రయాణం చేసే విమానాల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పుడు, రైల్వేల వంటి సాధారణ ప్రజలు ప్రయాణించే సంస్థలనైనా, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, లేదా పబ్లిక్ సెక్టార్ ఇన్సూరెన్స్ కంపెనీలనైనా ఇలాంటి ప్రైవేటు సంస్థలకు పూర్తిగా అప్పగిస్తే, పరిస్థితులు ఇంకా ఎంత దారుణంగా ఉంటాయో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సర్వీసైనా ప్రైవేటీకరణ అయిన వెంటనే అది ఉన్నతంగా మారిపోతుందని నాయకులు భారత ప్రజల చెవుల్లో పూలు పెడుతుంటారు. భజనలో కూరుకుపోయిన కొంత భాగం మధ్యతరగతి వర్గం కూడా ఇదే భావించడం చూస్తున్నాం. కానీ, అది అన్ని వేళలా నిజం కాదని ఈరోజు ఇండిగో సంఘటన బహిర్గతం చేసింది. ప్రభుత్వాలను సైతం శాసించగలిగే స్థాయికి ఇలాంటి గుత్తాధిపత్య సంస్థలు రాకముందే, ప్రభుత్వాలు ప్రజల కోణంలో ఆలోచించి, ప్రజలకు పనికొచ్చే ఆర్థిక విధానాలు అవలంబించగలిగితేనే, ఇలాంటి విపత్కర పరిణామాల నుండి ప్రజలకు విముక్తి లభిస్తుంది.

# గ్లోబల్ సమ్మిట్ దేశానికి మార్గదర్శకం!

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 విజయవంతమైంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగిన ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి చిహ్నంగా నిలిచింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో విడుదలైన 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047' రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి కూడా తోడ్పడనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ ఎదగడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో దూసుకుపోతోంది.. విద్య, యువతకు ఉపాధి, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, ఉద్యోగులకు భరోసా ఇలా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్లో ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047తో వందేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగం పట్ల సమగ్రమైన ప్రణాళికలు అవసరం. ప్రస్తుత జీఎస్డీపీ రూ.16.41 లక్షల కోట్ల నుండి ట్రిలియన్ దిశగా, అక్కడి నుండి 3 ట్రిలియన్ దిశగా చేరు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగాల వారీగా పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకుంది. విజన్ డాక్యుమెంట్లో ఈ రంగాలను ప్రభుత్వం సెక్టార్ల వారీగా విభజించింది. ఈ డాక్యుమెంట్ను 4 లక్షల మంది ప్రజల సూచనలు, ఐఎస్బీ నిపుణులు, నీతి అయోగ్ సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళిక రూపొందింది. పారి శ్రామికాభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మాన్యుఫ్యాక్చర్ హబ్లు, ఏరోస్పేస్, సెమికండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్స్, లైఫ్ సైన్స్, రేడియల్ హైవేలు, విద్యుత్తు వాహనాల తయారీ అంటూ జిల్లాల వారీ సమతుల్య అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు యువతకు ఉన్నతస్థాయి ఉద్యోగాల కోసం మానవ పెట్టుబడి, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ రూపొందించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్లో రూ.5,75,000 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదరడం తెలంగాణ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తూ ప్రభుత్వం నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ఈ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మారింది. ఐటీ రంగంలో ప్రముఖ కంపెనీలతో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, పర్యాటకం, ఫార్మా, ఆటోమొబైల్, డేటా సెంటర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందుకొచ్చాయి. ఈ ఫ్యూచర్ సిటీలో వేల కోట్ల పెట్టుబడులతో పాటు ఎన్నో వేల ఉద్యోగ అవకాశాలు ఉండనున్నాయి. అలాగే ప్రభుత్వం ఈ సిటీలో పారిశ్రామిక




అభివృద్ధితో పాటు పర్యావరణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ కార్బన్ రహిత ప్రాంతంగా రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇక వ్యవసాయంలో అధికోత్పత్తి, ఆహార ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రైతు సంఘాలు, గిడ్డంగులు, మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారు. దాంతో పాటు సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1 లక్ష కోట్ల రుణాలు, 60 ఏళ్ల వారికి ఆరోగ్యం అందుతుంది. ఇక ప్రజారోగ్యానికి రూ.30,000 కోట్లు కేటాయించనున్నారు. మరోవైపు విద్యా వ్యవస్థలో అప్రెంటిషిప్ విధానం తీసుకొచ్చి తెలంగాణ స్కిల్ మిషన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో యువతకు అవకాశాలు మెరుగుపర్చేందుకు విజన్ డాక్యుమెంట్లో ప్రాధాన్యతిచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ కేంద్రకంగా జరిగిన ప్పటికీ హైదరాబాద్ సాంకేతిక కేంద్రంగా మారుతూ పరిసర జిల్లాలకు కూడా విస్తరిస్తోంది. అభివృద్ధిని కేవలం గ్రేటర్కు మాత్రమే పరిమితం చేయకుండా జహీరాబాద్, నిజామాబాద్, కాకతీయ టెక్స్టైల్ పార్క్, కొడంగల్ క్లస్టర్లతో ప్రాంతీయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, అధికారుల కృషితో ఈ సమ్మిట్ విజయవంతంగా ముగిసి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రాంగణాన్ని సందర్శించడానికి ప్రభుత్వం మూడు రోజుల పాటు అవకాశం కల్పించింది. గ్లోబల్ సమ్మిట్కు ఊహించిన దానికంటే భారీ స్పందన రావడంతో తెలంగాణ 'అన్స్టాపబుల్', 'అన్బీటబుల్'గా మారడం ఖాయం. తెలంగాణ ప్రభుత్వ సంకల్పం, ప్రజల సహకారంతో వికసిత్ భారత్కు తెలంగాణ మార్గదర్శకంగా నిలుస్తుంది.

# ఖాదీ పరిశ్రమను కాపాడరా?


"మేక్ ఇన్ ఇండియా–మేడ్ ఇన్ ఇండియా, విదేశీ వద్దు–స్వదేశీ ముద్దు" ఇదీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్లోగన్. బహిరంగ సభలు, మన్‌కీ బాత్ లాంటి వేదికలపై ఉత్సాహంగా, ఆకట్టుకునేలా ప్రసంగిస్తారు. మన ప్రధాని మాటలకు అర్థలు వేరులే.అన్నట్లుగా ఆచరణలో కనబడుతుంటుంది. ఇందుకు తెలంగాణలోని ఖాదీ వస్త్ర పరిశ్రమనే ఉదాహరణ. స్వాతంత్రానికి ముందు, ఆ తరువాత 2014 వరకు ఆదరణ లభించిన ఖాదీ పరిశ్రమ..నేడు మూసివేత దిశలో కొట్టుమిట్టాడుతోంది. చాలాచోట్ల వస్త్ర పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆదరణ, ప్రోత్సాహకాలు లేక ఉత్పత్తులు సాగించలేని దుస్థితికి నెట్టవేయబడ్డాయి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో 1919లో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఖాదీ వస్త్ర పరిశ్రమకు 1948 వరకు మహాత్మా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఖాదీ పరిశ్రమకు అధ్యక్షులుగా ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఖాదీ విలేజ్ ఇండిస్టీస్ కమీషన్ (కేవీఐసీ), ఖాదీ బోర్డులు ఏర్పాడ్డాయి. వస్త్ర ఉత్పత్తితో గ్రామాల్లో ప్రారంభమైన కుటీర పరిశ్రమ ఇతర రంగాలకు విస్తరించింది. ఖాదీ కమీషన్ కిందనే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాడ్డాయి. వాటికి నలభైశాతం రాయితీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. బడా కార్పోరేట్, విదేశీ వస్త్ర పరిశ్రమలు ఏర్పాడ్డాక..చిన్న, మధ్య తరహా కుటీర వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఇందులో మొదటి వేటు ఖాదీ పరిశ్రమపైనే పడింది. నాణ్యమైన పత్తి నుండి దారంగా (చేతి ద్వారా స్పిన్నింగ్), ఆ తరువాత మగ్గం ద్వారా ఖద్దరు వస్త్రాన్ని ఉత్పత్తి చేసి ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు సాగించే వావిలాల, మెట్‌పల్లి ఖాదీ సంస్థలు..కార్పోరేట్ పరిశ్రమలతో పోటీ పడలేక, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లేక మూసివేత దశకు చేరుకున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాలలోని ఖాదీ పరిశ్రమకు దేశ వ్యాప్త చరిత్ర ఉంది. ఈ ఖాదీ సంస్థకు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, మాజీ ఎంపీలు కెప్టెన్ లక్ష్మికాంతారావు, వొడితెల రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి అధ్యక్షులుగా వ్యవహరిం చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ, పీవీ కూతురు వాణీదేవి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇక్కడ ఉత్పత్తి అయిన జాతీయ జెండా ఎర్రకోటపై రెపరెపలాడేది. ఇక్కడి ఖద్దరు వస్త్రాలు ఇరత రాష్ట్రాల్లో ప్రాచూర్యం పొందేవి. గతంలో వేల సంఖ్యలో ఉన్న కార్మికులు..ఇప్పుడు కనీసం యాభై మంది కూడా పని చేయని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రస్తుతం ఈ ఖాదీ పరిశ్రమ మూసివేత దశలో ఉంది. రెండేండ్లుగా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన మార్కెటింగ్ డెవలాప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) ఇతర నిధులు రావడం లేదని ఇక్కడి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమ కూడా బారీష్టాలు ఎదుర్కొంటుంది. స్పిన్నర్, వీవింగ్ కార్మికులకు చేతినిండా పని కల్పించలేని పరిస్థితులు నెలకొన్నాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, హుడూరు..కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆస్తులున్నాయి. ఖాదీ పరిశ్రమ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో హుడూరులోని కొంత స్థలం విక్రయానికి పెట్టగా..అది వివాదానికి దారితీసింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాదీ పరిశ్రమను పరిరక్షణకు, అభివృద్ధికి పట్టించుకునే దిక్కులేదు. ఆయా జిల్లా కేంద్రాల్లో పరిశ్రమల కేంద్రం ఉన్నప్పటికీ..ఇక్కడి అధికారులకు ఖాదీ పరిశ్రమపై కనీస అవగాహన లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం పథకాలు, ఇతర నిధులపై జిల్లా స్థాయి అధికారులతో పార్లమెంటు సభ్యులు దిశ సమావేశం నిర్వహిస్తారు. కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజరు, ధర్మపురి అరవింద్ వారి పరిధుల్లోని ఖాదీ పరిశ్రమల గురించి ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి పరిధుల్లోని వావిలాల, మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమలను సందర్శించి..కేంద్రం నుండి రావాల్సిన నిధులు, ప్రోత్సాహకాలను అందించేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తొలి అధ్యక్షులు మహాత్మా గాంధీ, వారి స్వదేశీ ఉద్యమస్ఫూర్తితో ఏర్పడ్డ వావిలాల, మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్ర కాంగ్రెస్ సర్కారుపై ఉంది.

# స్వాతంత్ర్య సమరయోధుడు కె.ఎస్. శాస్త్రి

కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి నాటి స్వాతంత్ర్య పోరాట అగ్ర నేత లకు సన్నిహితులు. బులుసు, దువ్వూరి, దుర్గాబాయి వంటి వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన "విశాఖ గాంధీ"గా సుపరిచి తుడు. కొల్లూరు సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురం లో నవంబరు 1922 లో జన్మించాడు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసాడు. ఆయన తండ్రి బ్రహ్మాజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యాడు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నాడు. బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో కలసి పనిచేసాడు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాట క్రమంలో కరండ్లీపూర్ క్యాంపు వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించాడు. దాని ఫలితంగా అయన గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించ బడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా ఇతర యువకుల వలెనే యిష్టపడే వాడు. కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యాడు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మాక్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు. సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్.ఎం.డి.సి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం చక్కెర ఫాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యాడు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం షుగర్స్ చే నడపబడి, ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించారు. సదరు సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించడం జరిగింది. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. వారితో కలిసి పని చేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు. అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయాన బావమరిది. విశాఖ నగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్లుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు. ఆయన 2016 డిసెంబరు 13 న తన 95వ యేట మరణించారు.

రాజకీయాల్లో చెరగని ముద్ర తెల్ల లక్ష్మీకాంతమ్మ

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ విభజన రాజకీయ విభజన








## బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీసెల్ కన్వీనర్ చేడం వెంకటరమణగుప్త

**రాజేంద్రనగర్,డిసెంబర్12(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను విభజించిన తీరు కేవలం కొన్ని రాజకీయ పార్టీల లబ్ధి చేకూరేలా ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీసెల్ కన్వీనర్ చేడం వెంకటరమణగుప్త అన్నారు.అందులో భాగంగానే మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను నాలుగు ముక్కలుగా విభజించారని ఆయన ఆరోపించరు.ఈ మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా చేడం వెంకటరమణగుప్త మాట్లాడుతూ... రాజకీయపరంగా లబ్ధిపొందేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.స్థానికంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను అస్తవ్యస్తంగా విభజన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ వైపు గగన్ పహాడ్,ప్రేమావతిపేట, భవానీకాలనీలో రాజేంద్రనగర్ డివిజన్ లో కలిపారు.ఇంకో వైపు మోహన్ రెడ్డి నగర్ ను శాస్త్రీపురంకు కలపడం జరిగిందన్నారు.శాస్త్రీపురంలో ఉన్న నూరినగర్ అలీనగర్,బండ్లగూడ పోలీసుస్టేషన్ వెనుక వైపు భాగం శాస్త్రీపురం నుంచి ఇప్పుడు కాటేదాన్ డివిజన్ లో కలపడం జరిగిందని మండిపడ్డారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ నైసర్గ రూపమే మారిందన్నారు.ఇది కొన్ని పార్టీలకు ఉపయోగపడే విధంగా మార్చినట్లు భావిస్తున్నామన్నారు.ఈ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని వివరించారు. కాటేదాన్ డివిజన్ నుంచి అలీనగర్,నూరికాలనీని తొలగించి శివరాంపల్లి గ్రామాన్ని కలుపాలని కోరారు.ఈ మేరకు పరిశీలిస్తామని తెలిపినట్లు వివరించారు. ఫిర్యాదు చేసిన వారిలో మైలార్ దేవ్ పల్లి డివిజన్-2 బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ సామ రాహుల్ రెడ్డి,రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేవైఎం కోకన్వీనర్ మాగాని శివకుమార్, బిజెపి నాయకులు బొమ్మరాజు నరసింహ, తదితరులు ఉన్నారు.

# మణికొండలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ను కోరిన మణికొండ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ





**మణికొండ,డిసెంబర్12(సూర్యరేఖ)** మణికొండను గ్రేటర్ హైదరాబాద్‌లో కలిపినప్పటికీ పరిష్కరించాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మణికొండ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.ఈ మేరకు శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రధాన సమస్యలను ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ...ప్రధానంగా మణికొండ మున్సిపాలిటీలో ఆస్తి విలువల అంచనా ప్రకారం ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారన్నారు.హైదరాబాద్ లో మాత్రం నెలసరి కిరాయి ప్రాపర్టీ ట్యాక్స్ ప్రకారం వసూలు చేస్తున్నారని,హైదరాబాద్ లో ఓటరు నమోదు ఒక పద్ధతి ప్రకారం ఉన్నాయని,అందుకు భిన్నంగా మణికొండలోని కుటుంబ సభ్యుల ఓట్లు తలా ఒక పోలింగుస్టేషన్లలో ఉన్నాయని,ఆ తేడాలు లేకుండా సరి చేయాలని,మణికొండలో నామమాత్రపు అనుమతులు తీసుకొని ఇష్టారీతిన అడ్డు అదుపు లేకుండా కట్టడాలు చేస్తున్నారని మండిపడ్డారు.వాటిని కట్టడి చేయాలని మణికొండలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని,అందుకు తగ్గ ప్రణాళిక చేయాలని కోరామన్నారు.ప్రతి సమస్యకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,షేక్ ఆరీఫ్,మహమ్మద్ ఆరీఫ్,సుమనళిని,శ్రీధర్,బిందు దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





**ఉప్పల్,డిసెంబర్12(సూర్యరేఖ)** ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన రజిత పరమేశ్వర్ రెడ్డికి అర్చకులు,దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు.అనంతరం శ్రీకాలభైరవ స్వామి దేవాలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజల ప్రభాకర్,ఈగ సంతోష్ ముదిరాజ్ నిధానకవి సుధాకర్ శామీర్పేట్ వినోద్ రెడ్డి,కంచ మీది శివయ్యముదిరాజ్,తెల్కల మోహన్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి రమాకాంత్ రెడ్డి,శామీర్పేట్ రాకేష్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,ఉపేందర్ రాజు,రెడ్డిగారి సంజీవ్ రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి ఎలల్లారి నర్సింహారెడ్డి,లెక్కల అంజి రెడ్డి దేవిరెడ్డి బొమ్మ



రత్నం,బీమ్ సేన్,ఉపేందర్ యాదవ్ తుమల్ల రాజేందర్ రెడ్డి,అలుగులు అనిల్ కుమార్, గరిదాస్ వెంకటేష్,సీసాల గణేష్ ప్రమోద నాగూర్ భాషా పీరంభి మమత రజిత,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహాపడిపూజ విజయవంతం కావడంతో ప్రత్యేక పూజలు..



**మణికొండ,డిసెంబర్12(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.శుక్రవారం నెమలినగర్ స్థానిక భక్త దంపతులు దండుగ లక్ష్మీ,శ్రీనివాస్,వారి పుత్రులు కుమార్,చంటి ఆధ్వర్యంలో శివాలయం దేవస్థానంలో పూజ అనంతరం అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘనంగా జరిగినట్లు తెలియజేశారు.స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగల్ల ధనరాజ్ గుట్టమీది నరేందర్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు షేక్ ఆరీఫ్ మహమ్మద్ ఆరీఫ్ సుమనళిని దేవిప్రియ బిందు,తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు రోజుల్లో శబరిమలై దర్శనం చేసుకుంటాం..

**రమేష్ రెడ్డి గురుస్వామి**



**రాజేంద్రనగర్,డిసెంబర్12(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో స్వాములు శబరిమలైను దర్శించుకుంటామని రమేష్ రెడ్డి గురుస్వామి అన్నారు.సువర్ణభూమి శబరిమలై మహాపాదయాత్ర కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుంచి బయలుదేరి ఇప్పటివరకు 35 రోజులు నడిచి స్వాములు పాదయాత్రలో మొదటి ఘట్టమైన ఇరుముడి కార్యక్రమం తమిళనాడు ఇళయరాజా గెస్ట్ హౌస్ లో నిర్వహించుకున్నారు.ఇరుముడి కార్యక్రమం పూర్తిచేసుకుని రెండు రోజుల్లో సన్నిధానం చేరుకొని ఆహరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని సన్నిధానం చేసుకుంటారని స్వాములు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ...స్వాములు అందరూ ఏ ఆటంకాలు లేకుండా నడుస్తూ ఉన్నారని,స్వామి దర్శనం విజయవంతంగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గురుస్వామి,రమేష్ రెడ్డి గురుస్వామి,అఖిల్ స్వామి,లోకేష్ స్వామి,భరత్ స్వామి,తేజ స్వామి,రాజ్ కుమార్ స్వామి,సాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

**వెంకటాపూర్ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి మీనా యాదగిరి..**






**కొల్చారం,డిసెంబర్12 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ నుంచి పోటీ చేస్తున్న మీనా యాదగిరి నన్ను ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వెంకటపూర్ గ్రామ ప్రజలను కోరారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని మీనా యాదగిరి తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ...మెదక్ ఎంపీ రఘునందరావ్ సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో స్కూల్ నుండి వెంకటేశ్వర గుడి వద్దకు రోడ్డు వేయిస్తానని,అలాగే బోరు మోటర్ నాలుగు సింగిల్ ఫేస్ మోటార్లు వెంకటేశ్వర గుడి వద్ద పోచమ్మ గుడి వద్ద స్కూల్ వద్ద కొత్త ప్లాంట్ వద్ద సిసి రోడ్లు పెండింగ్లో ఉన్నవన్నీ ఎంపీ సహకారంతో రోడ్డు వేయిస్తానని తెలిపారు.కొత్త రేషన్ కార్డులు పిఎం కిసాన్ ఉజ్వల కలెక్షన్లు,నాలుగు జంక్షన్ సోలార్ లైట్లు,వెంకటాపూర్ గ్రామంలో రేషన్ డీలర్ కోసం ఏర్పాటు చేస్తానని,పోచమ్మ గుడికి గ్రీన్స్ మరియు సిసి రోడ్ ఏర్పాటు చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని,శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం తన వంతు సహకారం చేస్తానని హామీ ఇచ్చారు.10 లక్షల రూపాయలతో పెద్దమ్మ గుడి నిర్మాణానికి మెటీరియల్ ఇప్పిస్తానని మేనిఫెస్టో ద్వారా ప్రజలకు హామీ ఇస్తున్నానని మీనా యాదగిరి తెలిపారు.

# ప్రమాదకర వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్యకు పరిష్కారం చూపాలి





**అసోసియేషన్ అధ్యక్షుడు అడికే మహేందర్,ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్12(సూర్యరేఖ)** ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్యకు పరిష్కారం చూపాలని అసోసియేషన్ అధ్యక్షుడు అడికే మహేందర్ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్,లు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లక్ష్మీగూడలోనే శ్రీమల్లికార్జుననగర్ లో కరెంట్ తీగలు సర్వీస్ వైర్ కిందికి వేలాడుతున్న విషయాన్ని విద్యుత్ సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి కాటేదాన్ సబ్ స్టేషన్ లోని ఏఈని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్థానికంగా ప్రజలు ప్రమాదకర విద్యుత్ వైర్లతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ప్రతినిధి,విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్యకు ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు,ఘనసన్మానం








**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్12(సూర్యరేఖ)** హైటెక్ హైదరాబాద్ లో ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు ఫంక్షన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జీ.లక్ష్మీనారాయణ,అతిథులుగా ఓయూ రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ తిరుపతి రావు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రావు,ట్రస్మా హైదరాబాద్ అధ్యక్షులు ఉమామహేశ్వర్లు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి,విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య విద్యార్థులను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిలో కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చదిద్దుతున్నందుకు గాను ప్రముఖులు సీబీఐ మాజీ జె.డి.జీ.లక్ష్మీనారాయణ,ఓయూ రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ తిరుపతిరావు,ట్రస్మారాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్,నగర అధ్యక్షులు ఉమామహేశ్వర్ల చేతుల మీదుగా ఘన సన్మానం పొంది,జ్ఞాపికలను అందుకున్నారు. ఈ పాఠశాలలో సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీరప్పగారి గాలయ్య సూర్యరేఖ ప్రతినిధితో మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం విద్యకే పరిమితం కాకుండా చదువుతో పాటు సంస్కారం,ఉన్నత విలువలను నేర్పడం జరుగుతోందని అన్నారు.

## రామంతపూర్ డివిజన్లో రూ.1.20 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు





**ఉప్పల్,డిసెంబర్12 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్‌లో రూ.1.20 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక రామంతపూర్ కార్పొరేటర్,తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. శ్రీనగర్ కాలనీలో ఓపెన్ జిమ్,సీసీ రోడ్డు నిర్మాణం భవానినగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్,వాసవినగర్ రోడ్ నం-2లో సీసీ రోడ్డు తదితర పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కార్పొరేటర్ ప్రారంభించారు. డివిజన్ అభివృద్ధి కోసం ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందించడంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ చేస్తున్న నిరంతర కృషిని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...రాజకీయాల కతీతంగా ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రామంతపూర్ డివిజన్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు వెల్లడించారు. అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ... ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను 90 శాతం మేరకు పరిష్కరించినట్లు తెలిపారు. డివిజన్లోని అన్ని కాలనీలో దాదాపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు వివరించారు. పెండింగ్ లో ఉన్న పనులకు సంబంధించి త్వరలోనే నిధులు కేటాయించాలని సంబంధిత అధికారులను కోరినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకటరావు,పసుల ప్రభాకర్ రెడ్డి,గడ్డం సాయికిరణ్ రాంబ్రహ్మం బాబుయాదవ్,తదితర నాయకులతో పాటు బిజెపి,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి..

### చిన్న ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చందాపురం జ్యోతి..

**కొల్చారం,డిసెంబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన చందాపురం జ్యోతి నరేందర్ రెడ్డి ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజల సహకారంతో పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని ఆమె తెలిపారు. అలాగే గతంలో మా మామ మాజీ ఉపసర్పంచ్ చందాపురం బాల్ రెడ్డి చేసిన సేవలు గ్రామ ప్రజలకు అందరికి తెలుసు అని అమె అన్నారు. తప్పకుండా గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె అన్నారు.




## సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు,కూటమి నాయకుడు అఖిలేష్ యాదవ్ కు ఘనస్వాగతం..



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్12(సూర్యరేఖ)** సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు ఇండియా కూటమి నాయకుడు అఖిలేష్ యాదవ్ నగరానికి విచ్చేసిన సందర్భముగా మాజీ యంపీ,టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్,మెంబెర్ అఫ్ పార్లమెంట్,రాజాసభ ఎం.అనిల్ కుమార్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎం.అరవింద్ కుమార్ యాదవ్,ల సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ కూరాకుల కృష్ణ పార్టీ శ్రేణులతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపాల్ రెడ్డి,గోల్కొండ ఆలయ కమిటీ ఛైర్మెన్ చంటిబాబు,సభ్యులు శ్రీకాంత్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శ్ అబ్దుల్ హమీద్,కార్వాన్ నియోజకవర్గం ఏబ్లాక్ మహిళా అధ్యక్షురాలు వనజ,బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు షకీల పార్టీ నేతలు దుర్గా,శ్యామల,హేమలత తదితరులు పాల్గొన్నారు..

## మెస్సీతో మ్యాచ్ తగ్గేదే లేదంటున్న రేవంత్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్12 (సూర్యరేఖ)** ఫుట్ బాల్ దిగ్గజం మెస్సి మ్యాచ్ కై రానుండడంతో హైదరాబాద్ లో సందడి మొదలైంది. నగరంలో ఎక్కడ చూసినా మెస్సి,సీఎం రేవంత్ బ్యానర్లే, స్వాగత వేదికలు దర్శనమిస్తున్నాయి. ఈ నెల13న ఫుట్ బాల్ మ్యాచ్ జరిగే ఉప్పల్ లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చుట్టూ మాజీ స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,యువ కాపునాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు,బ్యానర్లు అట్రాక్ట్ చేస్తున్నాయి. ప్రముఖులను ఆహ్వానిస్తూ ఏర్పాటు చేసిన ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ కావాలని గడ్డం రవి ఆకాంక్షించారు. ఫుట్బాల్ అభిమానులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మ్యాచ్ ఆడుతుండడంతో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు రాజ్యసభ సభ్యులు మాజీ ఎమ్మెల్యేలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకాను ఉండడంతో రాచకొండ సిపి సుధీర్ బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బ్యాలెట్ బాక్స్,పోలింగ్ నిర్వహణపై అవగాహన సదస్సు..




**చెన్నూర్,డిసెంబర్12(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 2వ సాధారణ /ఎన్నికలు -2025,సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం స్టేజ్-2 జోనల్ ఆఫీసర్స్ ఆర్ ఓ,పిఓలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది,శిక్షకులు లక్ష్మీనారాయణ ఇట్టి కార్యక్రమంకు హాజరై బ్యాలెట్ బాక్స్ లు మరియు పోలింగ్ నిర్వహణపై ప్రేసిడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఇట్టి సమావేశంకు ఎంపీడీఓ జి.సత్యనారాయణ, తహసీల్దార్ వనజరెడ్డి,ఆర్ డబ్లుఎస్ డిఈ విద్యాసాగర్ ఎంపీవో శ్రీపతిబాపురావు,ఎంఈఓబి. శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి నాయకుడిని ఏనుకుంటేనే అభివృద్ధి..



**దామరగిద్ద,డిసెంబర్ 12(సూర్యరేఖ)** సర్పంచ్ ఎన్నికలో పార్టీలకతీతంగా ఎవరు గ్రామంభివృద్ధికి పని చేస్తారో వారిని గుర్తించి మొదటి సారి వచ్చిన ఓటు హక్కును వినియోగించుకునే వారు ఓటు హక్కుతో సర్పంచ్ ను ఎన్నుకోవాలని దామరగిద్ద విజయ్ కోరారు. ఎన్నికల్లో సమర్తవంతమైన నాయకుడు ఏన్నుకొనేందుకు బావిష్యత్ లోను ఓటును ఉపయోగించుకుంటామని విజయ్ దామరగిద్ద తెలిపారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు,జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో నిధులు మంజూరు..**

**జీహెచ్ఎంసీ కమిషనర్ ను కలిసి నిధులు మంజూరు చేయించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి**






**ఉప్పల్,డిసెంబర్12(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గానికి మరో సారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి.ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్లకు రూ.10 కోట్ల నిధులు వచ్చాయి.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో ఏకకాలంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.10కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. సీఎం,మంత్రిల సహకారంతో ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ను కలిసిరూ.10కోట్ల నిధులకు ఆమోదముద్ర వేయించారు.

**-కాప్రా సర్కిల్‌లో..**

కాప్రా డివిజన్‌లోని కందిగూడలో రూ.15 లక్షలతో సీసీ నిర్మాణం,కాప్రా డివిజన్‌లోని హస్తినాపురి కాలనీలో రూ.30లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం,కాప్రా డివిజన్‌లోని సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,కాప్రా డివిజన్‌లోని హెచ్ఎంటీ కాలనీలో రూ.15లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం కాప్రా డివిజన్ సాకేత్‌కాలనీలోని శ్రీయుగ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని సౌత్ కమలానగర్‌లో రూ.27.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఏఎస్‌రావునగర్ డివిజన్ సౌత్ కమలానగర్‌లోని సీనియర్ సిటిజన్ భవణానికి రూ.10లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఏఎస్‌రావునగర్ డివిజన్ ఎంఐజీ,ఎల్ఐజీ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మహేష్‌నగర్‌లో రూ.12.50లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మహేష్‌నగర్‌లో రూ.20 లక్షలతో సీవరేజ్‌లైన్ నిర్మాణం చర్లపల్లి డివిజన్ రైలు విహార్ కాలనీ,విద్యా మారుతినగర్ శుభోదయకాలనీలో రూ.80లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం,చర్లపల్లి డివిజన్‌లోని శుభోదయ మీనాక్షీ నగర్‌లలో రూ.20లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురంకాలనీ,ఇందిరానగర్‌లో రూ.40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్, నవోదయనగర్,కైలాసగిరికాలనీలలో రూ.40 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం,హెచ్‌బీకాలనీ డివిజన్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి కెనరా బ్యాంకు వరకు రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్‌షిప్‌లో రూ.26లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం,విస్తరణ పనులు మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణకాలనీలో రూ.20 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం,విస్తరణ పనులు,మల్లాపూర్ డివిజన్ పాత ఊరులోని గాంధీ విగ్రహం ప్రాంతంలో రూ.34లక్షలతో ఆర్‌సీసీ పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణం,మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురికాలనీలో రూ.20లక్షలతో సీవరేజ్‌లైన్ నిర్మాణం,నాచారం డివిజన్ రాంరెడ్డినగర్‌లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రాంతంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,నాచారం డివిజన్ కౌండిన్యనగర్ రాంనగర్, ఇందిరానగర్ ప్రాంతాలలో రూ.20లక్షలతో సీవరేజ్ పైపులైన్ నిర్మాణం,

**-ఉప్పల్ సర్కిల్‌లో**

చిలుకానగర్ డివిజన్‌లోని చిలుకానగర్ గుట్ట ప్రాంతంలో రూ.34.25 లక్షలతో వడ్డెర సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణం,చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డలో రూ.15.75 లక్షలతో రామాలయం కమ్యూనిటీహాల్ నిర్మాణం,చిలుకానగర్ డివిజన్ చిలుకానగర్ గుట్ట ప్రాంతంలో రూ.30 లక్షలతో కురుమ సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణం చిలుకానగర్ డివిజన్‌లోని ఇందిరానగర్, పాత కల్లు కాంపౌండ్ గల్లీలలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో రూ.24.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని రాంరెడ్డినగర్‌లో రూ.35.50 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,రామంతాపూర్ డివిజన్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంతంలో రూ.60 లక్షలతో బాక్స్ డ్రైన్ నిర్మాణం రామంతాపూర్ డివిజన్‌లోని భరత్‌నగర్ కమ్యూనిటీహాల్ కు రూ.20 లక్షలతో మరమ్మతులు,రామంతాపూర్ డివిజన్‌లోని గాంధీనగర్,వివేక్‌నగర్‌లలో రూ.20లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయినగర్‌లో రూ.45 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని సౌత్ స్వరూప్‌నగర్, హన్మసాయినగర్‌లలో రూ.35 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల బ్యాలన్స్ పనులు ఉప్పల్ డివిజన్‌లోని చర్చికాలనీ శ్రీరమణపురంలలో రూ.20 లక్షలతో నీటి సరఫరా,సీవరేజ్ పైపులైన్ల నిర్మాణం తదితర 36 అభివృద్ధి పనులు గాను నిధులు మంజూరైనట్లు పరమేశ్వర్ రెడ్డి వివరాలను వెల్లడించారు.

# సీతారామకాలనీలో రూ.55 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,డిసెంబర్ 12 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని సీతారామకాలనీలో రూ.55 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను శుక్రవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్లో సుమారు రూ.110 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని సీతారామకాలనీలో దాదాపు 95శాతం పనులను పూర్తయ్యాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీనే నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ.వినీల్ గౌడ్,ఏ.ఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీతారామకాలనీ అధ్యక్షులు గూడూరు రమేష్ గౌడ్, నాయకులు రామాంజనేయులు అంజిరెడ్డి, నర్సిరెడ్డి,బల్లెం వేణుమాధవ్ నాగేశ్వరరావు మధు, హరిబాబు,బంటిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలోని ఏ కాలనీ కూడా తార్నాక డివిజన్లో కలపొద్దు

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్**

**ఉప్పల్,డిసెంబర్12(సూర్యరేఖ)**గ్రేటర్ హైదరాబాద్ ను 300 డివిజన్లుగా విభజించిన తర్వాత నాచారం డివిజన్ ను మెయిన్ రోడ్డుకు ఒకవైపు హెచ్ఎంటి నగర్ కాలనీ అని మరొకవైపు నాచారం డివిజన్ అని రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో హెచ్ఎంటి కాలనీ డివిజన్ పాత నాచారం బౌండరీలతో ఉండటంతో ఎలాంటి ఇబ్బంది లేదు.కానీ పాతనాచారం డివిజన్లో ఉన్నటువంటి కొన్ని కాలనీలు తార్నాకలోకి వెళ్లినట్లుగా తెలుస్తుందని వాటన్నింటినీ పూర్వ నాచారం డివిజన్లోని అన్ని కాలనీలను కొత్తగా ఏర్పడ్డ నాచారం డివిజన్లోనే ఉంచాలని జిహెచ్ఎంసి ఏర్పాటుచేసిన అభ్యంతరాల డెస్క్ కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ శుక్రవారం వినతిపత్రం అందజేయడం జరిగింది.ఉప్పల్ శాసనసభ్యులు శ్రీబండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి ఇదే విషయమై తెలియజేసినట్లు చెప్పారు.దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నాచారంలో నుండి ఏఒక్క కాలనీ కూడా తార్నాకకు పోకుండా



చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆడ బిడ్డనై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి..

**చిన్న ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి చందాపురం జ్యోతి..**



**కొల్చారం,డిసెంబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన చందాపురం జ్యోతి నరేందర్ రెడ్డి ఘనపూర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజల సహకారంతో పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని ఆమె తెలిపారు.అలాగే గతంలో మా మామ మాజీ ఉపసర్పంచ్ చందాపురం బాల్ రెడ్డి చేసిన సేవలు గ్రామ ప్రజలకు అందరికి తెలుసు అని అమె అన్నారు.తప్పకుండా గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు

## సర్పంచ్ ఉత్కంఠ పోరులో గెలుపు ఎవరిదో?




**నిజాంపేట,డిసెంబర్12(సూర్యారేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు ఎన్నికల సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొమ్మన మల్లేశం,స్వతంత్ర అభ్యర్థి తిరుమలేష్,లగెలుపు కోసం ఇరు వర్గాల మధ్య పోరు సాగుతుంది. గ్రామంలో సంఘాల వారీగా విడిపోయి ఇద్దరి అభ్యర్థుల కోసం విడివిడిగా భారీ ర్యాలీ చేపట్టారు.ఈ ఎన్నికలలో ఎవరు గెలుస్తారో అని.? ఉత్కంఠ నెలకొంది.గత కొద్ది సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచ్ బరిలో ఇద్దరి అభ్యర్థుల మధ్యనే పోటీ ఉంటుందని,గ్రామంలో ఒకరికి ఒకరు తీవ్ర ఉత్కంఠ పోరు మధ్య ప్రచారం కొనసాగించడం ఆనాటి నుంచి వస్తుందన్నారు.ఈ ఎన్నికల తర్వాత గ్రామస్తులు అందరం కలిసిమెలిసి సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

**గతంలో కూడా దాదాపు పదికోట్ల పని చేశాను..**



**నిజాంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** ఆదరించండి అభివృద్ధి చేస్తానంటూ కాసింపూర్ తాండ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ధరావత్ రామచందర్ అన్నారు.ఖాసీంపూర్ తండాలో శుక్రవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గతంలో నిజాంపేట మండల కేంద్రం నుండి కల్వకుంట వరకు ఆరు కోట్ల రూపాయలతో బిటిలోడు చేయడం జరిగిందన్నారు.రజాక్ పల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు కాసింపూర్ గ్రామాలకు సిసి రోడ్లు నూతనంగా వాటర్ ట్యాంకులను డ్రైనేజీలను కట్టించడం జరిగిందన్నారు.ఇప్పుడు సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే కాసింపూర్ తండా నుండి జడ్చెరు తండ గ్రామం వరకు నూతన రోడ్డు వేయిస్తానన్నారు. కాసింపూర్ తండా నుండి కాసింపూర్ గ్రామం వరకు రోడ్డు వేస్తానన్నారు.షౌకత్ పల్లి,తిప్పలగుల్ల గ్రామాలకు బీటీ రోడ్ వేస్తానని పేర్కొన్నారు కాసింపూర్ తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.

## శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో హార్టీకల్చర్ డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం..

**రాజేంద్రనగర్,డిసెంబర్12(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా ములుగులోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని ఉద్యాన కళాశాలలలో ఉద్యాన డిగ్రీలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.భగవాన్ తెలిపారు.2025-26 సంవత్సరానికి బీ.ఎస్సీ(ఆనర్స్)హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశాలు కల్పిస్తున్నారు.ఈనెల17న ఉదయం 10.30 నుంచి బైపీసీతో 'ఈఏపీసెట్-2025'కు అర్హులై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కంబైన్డ్ కౌన్సిలింగ్ కు దరఖాస్తులు సమర్పించి,ర్యాంకు పొందిన విద్యార్థులు ఈ కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చని వివరించారు. హైదరాబాద్ రాజేంద్రననగర్ లోని ఉద్యాన కళాశాలలో 15 సీట్లు,వనపర్తి జిల్లా మోజెర్ల ఉద్యాన కళాశాలలో 32సీట్లు,మహబూబాబాద్ జిల్లాలోని మల్యాల కళాశాలలో10సీట్లు ఉన్నాయన్నారు. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్ సెంటర్లో కౌన్సెలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలు పొందవచ్చు. 9652456779 మొబైల్ నెంబర్‌లో సైతం సంప్రదించాలని సూచించారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండి మల్లమ్మ మల్లేశం**

**కొల్చారం,డిసెంబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండి మల్లమ్మ మల్లేశం మాట్లాడుతూ...నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి ఆపదలో మీ వెన్న అంటూ ఉంటా అని గ్రామ ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సమస్యల వెనువెంటనే పరిష్కారం చేస్తానని,నిరుపేదలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని,గ్రామ అభివృద్ధికి సహకారం చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. నర్సాపూర్ కాంగ్రెస్సీ కాంగ్రెస్ పార్టీ ఆవుల రాజురెడ్డి సహకారంతో కోనాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని బండి మల్లమ్మ మల్లేశం తెలిపారు.శుక్రవారం భారీ ఎత్తున గ్రామంలో





కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ప్రచారం చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ నేనున్నానంటూ మీ ఓటు ఉంగరం గుర్తుకు ఓటి వేసి గెలిపించాలని బండి మల్లమ్మ మల్లేశం తెలిపారు.ఈ ప్రచారంలో భాగంగా కోనాపూర్ గ్రామానికి చెందిన బండి యాదమ్మ,బండి వసంత,చక్రాల శ్యామల, మహంకాళి బూదెమ్మ కురుమ పుష్పమ్మ,కన్నారం విమల,కన్నారం హేమలత ఎర్ర శ్యామల,ఎర్ర సిద్ధమ్మ ఎర్ర దేవకర్ణ ,ఎర్ర శోభ,మ్యాతరి సత్యమ్మ కురుమ శంకర్,గ్యారల మల్లేశం ఎలకొండ మైపాల్ రెడ్డి,ఎలకొండ మాణిక్యరెడ్డి,చక్రాల సిద్ధిరాంరెడ్డి, చక్రాల మహేశ్వర్ రెడ్డి,చక్రాల శివరెడ్డి,మహంకాళి అంజయ్య,కాదులురి సురేష్ కన్నారం సామెల్,ఎర్ర బాబు,మహంకాళి చంద్రయ్య బండి సత్తయ్య,బండి నాగేష్,బండి రఘుపతి,బండి ప్రవీణ్,కన్నారం దేవదాస్ కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి







**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..**

**నిజాంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంతో పాటు కల్వకుంట గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా డప్పు చప్పులు బోనాలు, మంగళహారతుల మధ్య ఆయనను ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక



గ్రామ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.నిజాంపేటలో పంజా మహేందర్,కల్వకుంటలో రంగా రాజాకిషన్,ను భారీ మెజార్టీతో గెలుపొందించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడంమే పని పెట్టుకున్నారని అరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపొందిస్తే గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట కల్వకుంట గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదు

**బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

**నిజాంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాగాల రజిత నగేష్ యాదవ్,లకత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తోగెలిపించాలని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసాలను ఎండగట్టాలంటే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.ఆరు గ్యారెంటీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతుందని మండిపడ్డారు.కొత్త పెన్షన్లు మహిళలకు పట్టుచీరలు ఆడపిల్లలకు స్కూటీ ఇస్తామని ఇవ్వలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 2500 రూపాయలు ఇస్తామని చెప్పి 24 నెలలు గడిచిన ఇప్పటికి ఇవ్వలేదన్నారు.ఈ లెక్కన ప్రతి ఒక్క






మహిళకు 24 నెలల కాలంలో 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క మహిళకు బాకీ ఉన్నాడనీ తెలిపారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే కాంగ్రెస్ పార్టీతో పోరాటం చేయాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికల లోసర్పంచ్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ పార్టీకి బలం చేకూర్చాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాకపోవడం ద్వారా రాష్ట్ర ఆగమమయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం14 సంవత్సరాలు పోరాటం చేసి, రాస్తారోకోలు, వంటావార్పు, తదితర కార్యక్రమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. 24 గంటల కరెంటు,రైతు పెట్టుబడి సహాయం, దాన్యం కొనుగోలు,రైతులకు రైతు బీమా, విత్తనాలు, తదితర ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల వ్యవధిలోనే రైతులకు కరెంటు తిప్పలు,యూరియా కొరత, పండించిన ధాన్యాన్ని కొనే దిక్కు లేదన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం,వైస్ చైర్మన్ సులోచన వెంకటస్వామి నాయకులు భాస్కరరావు,బాల్ రెడ్డి,వెంకట్ గౌడ్ బాల్ రెడ్డి, విజయ్,సంతోష్ రెడ్డి,మోహన్ రెడ్డి దుబ్బయ్య స్వామి,మల్లేశం దేవరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ ను బీరప్పగడ్డగా మార్చడానికి వ్యతిరేకించిన బీఆర్ఎస్ నాయకులు

**ఉప్పల్ డిప్యూటీ కమిషన్ ను కలిసి వినతి పత్రం అందజేసిన నేతలు..**

**ఉప్పల్,డిసెంబర్12(సూర్యరేఖ)**డిలిమిటెషన్ లో భాగంగా కొత్తగా ప్రకటించిన ఉప్పల్ సర్కిల్ డివిజన్ లో భౌగోళికంగా ఉన్న పాత ఉప్పల్ పేరును 24వ బీరప్పగడ్డ డివిజన్ గా ప్రకటించడని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఉప్పల్ అస్తిత్వాన్ని ప్రశ్నర్ధకం చేస్తూ ఉప్పల్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.ఉప్పల్ ప్రజల మనోభావాలకు అనుకూలంగా ఉప్పల్ ప్రజల అభిష్టం మేరకు ఏదైతే ఉప్పల్ పట్టణంలో దానిని ఉప్పల్ డివిజన్ గా ప్రకటించాలని,ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో అభ్యంతర సూచన పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అభివృద్ధి..

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంటారెడ్డి తిరుపతిరెడ్డి..**




**నిజాంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామపంచాయతీగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అందే కొండల్ రెడ్డి,కి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కెసిఆర్ హయాంలోని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇబ్బందుల గురిచేస్తుందన్నారు.మొదటి విడత ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారని,అలాగే రెండో విడత ఫలితాల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రభంజనం సృష్టిస్తారని అన్నారు. కల్వకుంట గ్రామ అభివృద్ధి కొండల్ రెడ్డితోనే సాధ్యమవుతుందని గ్రామస్తులు ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నాన్న మీ జ్ఞాపకం మధురం,ఎప్పటికీ మీస్ఫూర్తి పదిలం..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్12(సూర్యరేఖ)** శేరిలింగంపల్లిలోని మసీద్ బండ గ్రామం నాటి ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఆయుపట్టుగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ.శే సత్యనారాయణ పరమపదించి నేటి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి తనయులు,కుటుంబ సభ్యులు కీ.శే.సత్యనారాయణ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాల్లో వారి ఆశయ సాధనకు ద్వితీయ కుమారుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ క్రియాశీల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలు విదితమే.ఈ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సోదరుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎం.భిక్షపతి యాదవ్ తో పాటు వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులు హాజరై నివాళులు ఘనంగా అర్పించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... సత్యనారాయణ సేవా సమితి పేరున తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. సత్యనారాయణ భౌతికంగా మనకు దూరమైన ప్రజలకు సత్తన్నగారి కుమారుడిగా ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు.

## జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారం..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్12 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం,మందిపల్లి గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది.మూడు ప్రధాన పార్టీలు అయిన బీఅర్ఎస్,ధర్మసమాజ్ పార్టీ,బీజేపీ,జన సేనానాయకుల మద్దతుతో కలిసి సర్పంచ్ అభ్యర్థిని కలిసికట్టుగా బలపరిచి నందున సర్పంచ్ అభ్యర్థి పులగిరి సురేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వడం జరిగింది ఈ ప్రచారంలో భాగంగా వాడ,వాడకు తిరుగుతూ...వార్డు సభ్యులను ముగ్గురు ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులు,మిగతా ఏడుగురు బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులను,అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ,అలాగే తాను గెలిస్తే ఇంకా వేగంగా ఊరిని అభివృద్ధి కొరకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ ధన్వాడ మండలం కన్వీనర్ నరేష్ జిల్లా నాయకులు మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ నాయకులునరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి గొల్ల నర్సింహులు,బిజెపి పార్టీ జైపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జ్ పవన్ కుమార్ ఈ కార్యక్రమంలో కూట మిగా ఏర్పడి నాలుగు పార్టీల కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు

# ఆకుతోటపల్లి గ్రామ అభివృద్ధికి కత్తెర గుర్తుకు ఓటెయ్యాలి





నిట్ట నారాయణ

ఆకుతోటపల్లిలో ప్రచారం చేస్తున్న నారాయణ, పడమటి శ్రీధర్ రెడ్డి

**ఆమనగల్లు,డిసెంబర్12(సూర్యరేఖ)**ఆకుతోటపల్లి గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిట్టనారాయణ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆకుతోటపల్లి,గౌరారం గ్రామాలలో నారాయణ విస్తృత ప్రచారం చేపట్టారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశీర్వాదంతో సర్పంచ్,గా గెలిచిన వెంటనే గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తానని నారాయణ తెలిపారు.నారాయణను గెలిపించుకునేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... ఆకుతోటపల్లి నుండి గౌరారం మీదుగా ముద్విన్ వరకు ఎమ్మెల్యే నిధుల నుండి బిటీ రోడ్డు వేయిస్తాని అన్నారు.సీసీ రోడ్లు,డ్రైనేజి,నీటి,వీది దీపాలు మరియు విద్యుత్ స్తంభాలు వేయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పిస్తామన్నారు. గౌరారంకు ఆర్టీసీ బస్సులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని/ విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు.గ్రామంలో పుట్టబోయే మహలక్ష్మిలకు రూ.10,000/-అందిస్తానని చెప్పారు. గ్రామంలో ఉన్న వయోవృద్ధులకు గర్భిణీ స్త్రీలకు ఆమనుగల్లు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఉచిత ప్రయాణం కల్పిస్తానని హామీ ఇచ్చారు.18 సంవత్సరాలు నిండినటువంటి పేద యువతి,యువకులకు మరియు రైతులకు పోస్టాఫీసులో ప్రమాద భీమా కల్పిస్తానని పేర్కొన్నారు.

# రక్షణ నియమాలు పాటించి.. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి..

రక్షణ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి






**మందమర్రి,డిసెంబర్12(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి రక్షణ నియమాలు పాటించి,బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని రక్షణ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి అన్నారు.56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి,ఎస్ఓటు జిఎం కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్ ఏరియాలోని జివిటిసిని శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని,తద్వార సింగరేణి సంస్థకు,దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని వారు అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పనిగంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. అనంతరం మందమర్రి ఏరియ ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్ మాట్లాడుతూ...రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు.ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుంది అని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు.సింగరేణి సంస్థ యొక్క లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అన్నారు.గనిలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురి అయినప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రధమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు.అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరినీ ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచె సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ వి.వెంకటరాజు డివైస్ ఇఈ అండ్ ఎంఎండబ్ల్యూఎస్ కార్పొరేట్, వివి.మధుకర్ డివైజిఎం (ఎస్ఎంఎంసి),వికె సిఎం కొత్తగూడెం జీవీటీసీ మేనేజర్ టి.శ్రీధర్,జీవీటీసీ శిక్షకులు అశోక్,సీనియర్ అధికారులు జివిటిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నేరగాళ్లపై రౌడీషీటర్ల తరహా నిఘాతో హైదరాబాద్ లో డ్రగ్స్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు





**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్12(సూర్యరేఖ)** సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు మహమ్మారిని కూకటి వేళ్ళతో ఏరిపారేసేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ ఐపీఎస్ స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై ఎటువంటి నిఘా ఉంచుతామో డ్రగ్స్ నేరగాళ్ళు,పెడ్లర్లపైనా అదే స్థాయి నిఘా ఉంటుందని ఆయన హెచ్చరించారు.డ్రగ్స్ నియంత్రణ చర్యల్లో భాగంగా బంజారాహిల్స్లోని టీజీఐసీసీసీలో శుక్రవారం నగర సీపీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ అధ్యక్షతన అత్యున్నత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది.ఈ భేటీలో ఐబీ,డీఆర్ఐ, ఎన్సీబీ,ఎక్సైజ్,కౌంటర్ ఇంటెలిజెన్స్ ఈగల్ ఎఫ్ఆర్ఆర్వో తదితర కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నగరంలో మాదకద్రవ్యాల నెట్వర్కు చెక్ పెట్టేందుకు 'హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్' (హెచ్-న్యూ)ను మరింత బలోపేతం చేస్తున్నట్లు సీపీ ప్రకటించారు.ప్రస్తుతం ఉన్న బృందాలకు అదనంగా మరో నాలుగైదు కొత్త బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ నిందితుల అరెస్టుల్లో ఈ బృందాలు కీలకంగా వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్కరోజుతో ముగిసే ప్రక్రియ కాదని,అది నిరంతర పోరాటమని సీపీ పేర్కొన్నారు.ఈ క్రమంలో అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఇకపై ప్రతినెలా అన్ని ఏజెన్సీలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి,కేసుల పురోగతిని సమీక్షించనున్నట్లు తెలిపారు.డ్రగ్స్ కట్టడికి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.పాత కేసులు నిందితుల కదలికలు,కొత్త నేర పద్ధతులపై ఎప్పటికప్పుడు సమాచారాన్నిమార్పిడి చేసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.డ్రగ్స్ రవాణా వినియోగంలో విదేశీయుల పాత్రపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. విమానాశ్రయాల్లో ప్రయాణికుల సమాచారం ఆధారంగా సంబంధిత ఏజెన్సీస్ నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమానితుల కదలికలపై నిఘా పెట్టడంపై చర్చించారు. అలాగే,డ్రగ్స్ రవాణాకు కొరియర్ సర్వీసులు వేదికగా మారుతున్న నేపథ్యంలో వాటిపైనా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు.వైద్యం కోసం నగరానికి వచ్చి ఆసుపత్రుల్లో చేరకుండా తిరుగుతున్న విదేశీయుల వ్యవహారాన్ని సీరియస్గా తీసుకోవాలని,ఇలాంటి వారి వివరాలను డీఆర్ఐ,ఎఫ్ఆర్ఆర్ఓ అధికారులతో పంచుకుని వారిని వెంటనే ట్రాక్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్,ఐబీ జాయింట్ డైరెక్టర్ తిరుగణన సంబంధన్ ఐపీఎస్,డీఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ గురు రాజేష్,ఎన్సీబీ అసిస్టెంట్ డైరెక్టర్ విష్ణు వర్ధన్,ఈగల్ టీమ్ డీఐజీ అభిషేక్ మహంతి ఐపీఎస్,సీఐఎస్ఎఫ్ డీఐజీ మోహంకా ఎఫ్ఆర్ఆర్వో అప్పలనాయుడు ఐపీఎస్ ఇంటలిజెన్స్ ఎస్పీ భాస్కరన్ ఐపీఎస్,డిసిపి ఎస్.బి కె.అపూర్వారావు ఐపిఎస్,డిసిపి టాస్క్ ఫోర్స్ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్,డీఆర్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ అనురాగ్ సింగ్,తెలంగాణ ఆబ్కారీశాఖ జాయింట్ కమిషనర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం అభివృద్ధి కోసం పాటు పడ తానని సర్పంచ్ అభ్యర్థి గండి బాలరాజ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్12 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలం, కిష్టాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గండి బాలరాజ్ అభివృద్ధిలో గ్రామానికి పాటు పడతానని అన్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామఅభివృద్ధి గురించి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన పథకాలను సద్వినియోగం చేసుకొని,గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలపై ముందుకెళ్తానని,ఇల్లు ఇల్లు తిరిగి ప్రతి ఓటర్ ను కలిసి, హృదయపూర్వకంగా అభ్యర్థించారు.ఈ నెల14వ తేదీన జరగనున్న ఎన్నికలలో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రస్తుత ప్రతి పక్ష పార్టీల పెద్దలు వారి సొంత లాభాలకు ఒకటి అయ్యి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని నిజాలు తెలుసుకొని ఓటు వేయండని తెలిపారు.కిష్టాపురం గ్రామం ఆదర్శంగ తీర్చిదిద్దు తానని,ఈసారి తమకు తప్పక అవకాశం ఇవ్వాలని ప్రచారంలో ఓటర్లను వేడుకున్నారు.యువతకు ఉపాధి అవకాశాలు,మహిళల సాధికారిత,వృద్ధులు వివాహితులకు అవసరమైన ప్రభుత్వ పథకాలు సకాల ప్రయోజనాలను అందించే దిశగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గండి బాలరాజ్ తెలిపారు.

## ఆడ కూతుర్నే ఆశీర్వదించండి..


కొర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పడిశాల సోనియా..



**ఖమ్మం,డిసెంబర్12(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా విద్యావంతురాలు పడిశాల సోనియా వైఫ్ ఆఫ్ చాట్ల సునీల్ కుమార్ సర్పంచ్ అభ్యర్థికి పోటీలో ఉన్నారు.చాట్ల సునీల్ కుమార్ మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సారధ్యంలో ఈ గ్రామ మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి అనుమతితో ఎస్సీ రిజర్వేషన్ అవటంతో సర్పంచ్ అభ్యర్థిగా ఈ ఎన్నికలలో పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల గుర్తు ఉంగరం కావున ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ఏసి పడిశాల సోనియాని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,గ్రామ పురవీధుల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు.గ్రామ ఓటర్లు వారికి అభినందించి ఆశీర్వదిస్తున్నారు.


## మండల పరిషత్ కార్యాలయమును సందర్శించిన మెదక్ ఆర్డిఓ రమాదేవి





**రామాయంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డీఓ రమాదేవి రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి శుక్రవారం సందర్శించారు. పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్కు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లను వారు సమీక్షించారు.పోలింగ్ డ్యూటీలు,సామగ్రి పంపిణీ, భద్రతా చర్యలు వంటి ముఖ్యఅంశాలను ఇద్దరు అధికారులు పరిశీలించారు.ఎన్నికలు ప్రశాంతంగా మరియు నిబంధనలకు లోబడి నిర్వహించాలంటూ ఆర్డీఓ ప్రత్యేక సూచనలు ఎలక్షన్ సిబ్బందికి సూచించారు.సదుపాయాల సిస్టమ్ పనితీరు తదితర అంశాలపై వివరాలు సేకరించారు.పోలింగ్ డిస్ట్రిబ్యూషన్కు కావాల్సిన అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.రాబోయే ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తవుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# రెండో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి





**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**
**జిల్లా కలెక్టర్,అబ్జర్వర్ సమక్షంలో రెండవ విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి..**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్12 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రెండవ విడతలో ఎన్నికలు జరుగనున్న నారాయణపేట దామరగిద్ద ధన్వాడ మరికల్ మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండ మైజేషన్ ప్రక్రియను జిల్లాఎన్నికల అధికారి/కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకు రాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్ అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు.ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.అయితే నా మినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్,వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేక పోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పించారు. స్థానికత,విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని,ర్యాండ మైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 828 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా,20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**6మండలాల పరిధిలోని 160 జీపీలు,1379 వార్డులలో ఈనెల 14న రెండవ విడత ఎన్నికల పోలింగ్..**
**23గ్రామ పంచాయతీలు,306 వార్డులలో ఏకగ్రీవం**



**ఖమ్మం,డిసెంబర్12(సూర్యరేఖ)** రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కామేపల్లి,ఖమ్మం రూరల్, కూసుమంచి ముదిగొండ నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183గ్రామ పంచాయతీలు,1,686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు.ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు,306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది,1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు.ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 2,023 బ్యాలెట్ బాక్సులు,1,831పోలింగ్ అధికారులు,2,346 మంది ఓపిఓలను సిద్ధం చేశామని అన్నారు.రెండవ విడతలో 28లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని,అక్కడ సిసి కెమేరాలు,వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51వేల 327మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు, ఇందులో లక్షా 21వేల 164 మంది పురుష,లక్షా 30వేల156 మంది మహిళా,7గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలన్నారు.

# ఆరోగ్యం అనేది మనందరి ప్రాథమిక హక్కు





**ఆరోగ్యమే మహాభాగ్యం"అనే నినాదంతో ముందుకు సాగాలి.!**
**ఆరోగ్య వంతమైన సమాజమే-అభివృద్ధి చెందిన సమాజం సీనియర్ సివిల్ జడ్జి**
**ఈ ఆర్ టి పథకాల మీద అవగహన**
**జూనియర్ సివిల్ జడ్జి**

**నారాయణపేట జిల్లా,డిసెంబర్12(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్యనాయక్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ...ఆరోగ్యం అనేది అందరి ప్రాథమిక హక్కు,పేద,ధనిక తేడా లేకుండ ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందాలి,దీనినే "అందరికీ ఆరోగ్యం"(యూనివర్సల్ హెల్త్ కవరే జ్) అంటారు,ప్రతి సంత్సరం డిసెంబర్ 12న యూనివర్సల్ హెల్త్ కవ రేజ్ డేని ఈరోజు జరుపు కుంటాం.ఈ రోజు మనలక్ష్యం ఒక్కటే..ఆర్థిక ఇబ్బందులు లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలి,"నా ఆరోగ్యం-నాహక్కు"అనే నినాదంతో ముందుకు సాగుదాం.అందరికీ సంపూర్ణ ఆరోగ్యం,సురక్షితమైన భవిష్యత్తు అందించేందుకు మన వంతు కృషి చేద్దాం.భారతదేశంలో ఆరోగ్య బీమా,ప్రభుత్వ ఆరోగ్యవ్యవస్థలను బలోపేతం చేయడం,ప్రైవేట్ రంగాన్ని కలుపుకొని పోవడంద్వారా అందరికి ఆరోగ్యం అందించ వచ్చు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది మందులు సౌకర్యాలు అందుబాటులో ఉంచి ప్రజలపైఆర్థిక భారంతగ్గించలి. టీబీ డెంగ్యూ వంటి వ్యాధులు ఆర్థికంగా, సామాజి కంగా వెనకబడిన వారిని ఎక్కువగా బాధిస్తాయి. ఈ వ్యాధుల నివారణకు ప్రజారోగ్యవ్య వస్థను బలోపేతం చేయాలి. అనారోగ్యం వచ్చి నప్పుడు వైద్య ఖర్చుల భారం వల్ల ఏ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకూడదు గవర్నమెంట్ నుంచి వచ్చే స్కీమ్స్ గురించి వివరించారు.అందరికీ ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం మన లక్ష్యం. ప్రజా రోగ్య వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది.సుశిక్షితులైన వైద్య సిబ్బందిని అత్యాధునిక వైద్య సదుపాయాల ను అన్ని వేళలా అందుబాటులో ఉంచాలి. గ్రామీణ,పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉండకూడదు.మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది.పరిశుభ్రత,మంచి అలవాట్లు పాటించడం ద్వారా వ్యాధులను నివారించు కోవచ్చు. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటే, మిగతా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. సాధారణ చికిత్సలతో పాటు అత్యవసర సేవలనూ పటిష్ఠపరచే దిశగా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేసుకుంటేనేఅందరికీ ఆరోగ్య భద్రత కల్పించలి. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందాలి అందరం కలిసి ఆరోగ్యకరమైన సంప న్నమైన భారత దేశాన్ని నిర్మిద్దాం.15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత నయం పొందవోచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పిఓసిఎస్ ఓ)సామాజిక రక్షణ బాలకార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కే.సురేష్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్,కే.లక్ష్మీపతిగౌడ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్,విజయ్ కుమార్ (ఎం.పీ.హెచ్. ఈ.ఓ), అశోక్ కుమార్ (ఎం.పీ.హెచ్.ఈ.ఓ), వి.కుర్మన్న(రూరల్ హెడ్ కానిస్టేబుల్), డాక్టర్. ఎస్.బాలాజీ రావు (ఆ ర్.ఎం.ఓ)పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్నా పొన్నారం సర్పంచ్ అభ్యర్థి కిష్టస్వామి



**మందమర్రి,డిసెంబర్12(సూర్యరేఖ)**ఆశతో కాదు..ఆశయంతో వస్తున్నా. మీ ఓటుతో ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పొన్నారం సర్పంచ్ అభ్యర్థి కిష్టస్వామి స్పష్టం చేశారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బర్ల కిష్టస్వామి తన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో తన మద్దతు దారులతో కలసి బారి ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు.తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తను సొంతంగా ఒక మేనిఫెస్టో రూపొందించి ఈ హామీలన్నీ కచ్చితంగా అమలు చేస్తామని,ఇచ్చిన మాట తప్పని గ్రామ ప్రజలను బరోసా కల్పిస్తూ ప్రచారం చేపట్టారు.అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేస్తానని,మీ ఓటుతో ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.పొన్నారం గ్రామస్తులందరూ ఈ నెల17న జరగనున్న ఎన్నికల్లో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,మద్దతుదారులు పాల్గొన్నారు.


## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

**వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి తిరుపతి**



**మందమర్రి,డిసెంబర్12(సూర్యరేఖ)** తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి భారతపు తిరుపతి అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి భారతపు తిరుపతి శుక్రవారం ప్రచారం చేపట్టారు.తన మద్దతు దారులతో కలసి గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు.తనను ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేస్తానని,గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వెంకటపూర్ గ్రామస్తులందరూ ఈనెల17న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ఆడపడుచులకు బొట్లు పెడుతూ ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు మద్దతుదారులు పాల్గొన్నారు.

## మంజీర విద్యాలయంలో నవోదయ పరీక్షకు భారీ ఏర్పాట్లు..



**రామాయంపేట,డిసెంబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మంజీరా విద్యాలయంలో శనివారం జరగనున్న నవోదయ పరీక్ష ఏర్పాట్లను మండల విద్యాధికారి శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల13వ తేదీ శనివారం రామాయంపేట మండలం మంజీరా విద్యాలయంలో నవోద య ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.పరీక్ష ఉదయం 11:00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:30 గంటలకు ముగియను న్నట్లు వెల్లడించారు.విద్యార్థులు సకాలంలో కనీసం గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి తప్పనిసరిగా హాజరవలసిందిగా సూచించారు. చేగుంట,నార్సింగి, రామాయంపేట నిజాంపేట శంకరంపేట ఆర్ మండలాలకు చెందిన విద్యార్థులు ఈ కేంద్రంలో మొత్తం 207మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారని పరీక్షను నిష్పక్షపాతంగా,క్రమ శిక్షణతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఈఓ పేర్కొన్నారు.

# ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణనే లక్ష్యం

**నారాయణపేటజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి..**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్12 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికలదృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. అని జిల్లా ఎస్పీడాక్టర్ వినీత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు లోకల్ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులు ఈఫ్లగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటు వంటి భయాందోళనలకు గురికాకుండా శాంతి యుతవాతావరణంలో స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని,నిర్భయంగా ఓటేద్దాం ప్రజా స్వామ్యాన్ని రక్షిద్దాం,ఓటు మన హక్కుఅనే నినాదాలతో ఈఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. అని తెలిపారు. ఈఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి,చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక






శక్తులకు,రౌడీ షీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన అతి-సున్నితమైన గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రజలకు కీలక సూచనలు చేస్తూ,ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా,లేదా అను మానాస్పదవ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక,ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఎస్పీ అన్నారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి,అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణచర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య,సీఐ శివశంకర్,ఎస్ఐలు రాముడు వెంకటేశ్వర్లు,నరేష్, రాజు,శివశంకర్ పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది





**రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా**

**బిజే ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను అరెస్టు**

**హైదరాబాద్ :** సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ? ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటని ప్రశ్నించారు. మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలని డిమాండ్ చేసారు.. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారు రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్విహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలన్నారు. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైండ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

# రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు

## అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ

**సిద్దిపేట :** రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రక్రియలో భాగంగా అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు జిల్లాలోని అక్బర్పేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోడూరు దుబ్బాక, మిర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట 10 మండలాలలో 182 గ్రామాల్లో 1644 వార్డులకు సంబంధించి ప్రిసెండింగ్ అధికారులు 1973 మరియు అదనపు ప్రిసెండింగ్ అధికారులు 2436 మొత్తం 4409 అధికారులకు 1644 పోలింగ్ స్టేషన్ గాను ర్యాండమైజేషన్ ప్రక్రియ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ర్యాండమైజేషన్ అనంతరం పిఓ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేయబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ గూర్చి శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ




జయదేవ్ ఆర్య, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈ డి ఎం ఆనంద్ వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 18నుంచి నిరవధిక సమ్మె..

**కార్మికులు వేతనాల కోసం వినతి..**

**ఏఐటియుసి**



**ఖమ్మం,డిసెంబర్12(సూర్యరేఖ)** కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు అందక గత ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తహసిల్దార్ పులిసాంబశివుడుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ...మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి కార్మికులు వేతనాలు అందక అప్పుల పాలై అష్ట కష్టాలు పాలవుతూ ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబపోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు అందించాలని,ఆరు నెలల నుంచి పస్తులతో జీవిస్తున్నారని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు,మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ,కార్యదర్శి వజేర్మియా,నాయకులు జినుగు మణిరాజు,చింతపల్లి శ్రీను,ప్రకాష్ మోదుగు సీతమ్మ, యశోద మున్సిపాలిటీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓట్లుఅడిగె నైతిక హక్కులేదు..

**సర్పంచ్ పదవికి పోటీ చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి పుల్లప్ప**



**నారాయణపేట జిల్లా,డిసెంబర్12(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా, మరికల్ మండలం,రాకొండ గ్రామంలో 14 న,జరగబోయే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పుల్లప్ప పోటీ చేస్తున్న సందర్భంలో గ్రామంలో కొనసాగుతున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీలు కూటమిగా పోటీలో కలిసి పనిచేస్తున్నాయని అభ్యర్థి తెలిపారు. అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై పోటీల్లో ఉన్న పుల్లప్ప ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పూర్తి చేయలేదని,ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న సామెతలాగా,సమయం వృథా చేస్తుందని,అందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఓట్లు అడిగే నైతిక హక్కులేదని,అభివృద్ధిలో భాగం పంచుకునే వ్యక్తిని ప్రజలు ఆలోచించి పనిచేసే వారిని,సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఇంటింటి ప్రచారంలో గ్రామ ప్రజలను కలిసి ఓటు వేయాలని బిఆర్ఎస్,బిజెపి,పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటువేసి అదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆకట్టుకున్నారు.

## ఒక్కసారి యువతకు అవకాశం ఇవ్వండి..

**తీలేరు గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మురారి**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్12 (సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా మరికల్ మండలం, తిలేరు గ్రామంలో 14వ తేదీన జరుగుతున్న స్థానిక ఎన్నికలలో యువతకు ఒక్కసారి అవకాశం ఇస్తే అద్భుతాలు సాధిస్తారని తీలేరు గ్రామ బీఆర్ఎస్ సర్పంచి అభ్యర్థి మురారి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తీలేరు గ్రామంలో ఉదయం 10 గంటలకు బహిరంగంగా మాట్లాడుతూ...మహిళలు, యువకులతో గ్రామంలోని వివిధ వార్డులలో ప్రచారం, ర్యాలీని ర్వహించారు. అనంతరం తీలేరులో నిచౌరస్తాలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మురారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ నిరంకుశంగా పరిపాలిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏవి అమలు పరచలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలందరూ అనేక సంక్షేమ పథకాలు లబ్ధిచెందే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్ కుమార్,బసవరాజ్,శ్వేత,తదితరులు పాల్గొన్నారు.



## అఖండ-2పై నెగెటివిటీ నిజమే: రామ్ ఆచంట

వాయిదాలను దాటుకోని అఖండ2: తాండవం థియేటర్స్‌లోకి వచ్చేసింది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిని ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్ర, కబీర్ దుహాన్ సింగ్, శ్వాష్ఠ ఛటర్జీ, రాన్సన్ విన్సెంట్, అచ్యుత్‌కుమార్ తదితరులు నటించారు. ఎం తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట భారీ బడ్జెట్‌తో నిర్మించారు. అయితే, తాజాగా ఈ మూవీ రివ్యూలు, ఫలితంపై వారు రియాక్ట్ అయ్యారు. అఖండ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందని నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట పేర్కొన్నారు. బుక్‌మైషోలో కూడా గంటకు 25వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోతున్నాయన్నారు. హిందీ బెల్ట్‌లో సుమారు 800 థియేటర్స్‌లలో విడుదల చేశామన్నారు. అక్కడ కూడా మంచి టాక్ వచ్చిందన్నారు. అయితే, టాలీవుడ్‌లో వచ్చే రివ్యూలను తాము తప్పు పట్టడం లేదన్నారు. ఒక సినిమా రివ్యూ విషయంలో ఎవరి ఒపీనియన్ వారికి ఉండటంలో తప్పులేదన్నారు. కానీ, గ్రౌండ్ రియాలిటీ వేరుగా ఉందన్నారు. రివ్యూలతో సంబంధం లేకుండా సినిమాకు మంచి టాక్ వచ్చిందన్నారు. ఒక సినిమాకు వర్డ్ ఆఫ్ మౌత్ కీలకం అంటూ ప్రేక్షకుల ద్వారా మంచి టాక్ దక్కిందని తెలిపారు. 'అఖండ 2' మూవీకి ప్రేక్షకాదరణ దక్కినప్పటికీ.. ఇండస్ట్రీలో కాస్త నెగెటివిటీతో పాటు మిక్స్‌డ్ రిపోర్ట్ ఉందని రామ్ ఆచంట తెలిపారు.



## పెళ్లి తర్వాత ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు

యంగ్ బ్యూటీ శోభిత ధూళిపాళ, అక్కినేని నాగచైతన్య ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొద్ది కాలంపాటు డేటింగ్‌లో ఉన్న వీరిద్దరు ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ రెస్పాండ్ కాకుండా.. ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ షాకిచ్చారు. సింపుల్‌గా అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత చైతు వరుస చిత్రాల్లో నటిస్తూ హిట్స్ సాధిస్తున్నాడు. కానీ శోభిత మాత్రం కొద్ది రోజులు పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ఆసక్తికర కామెంట్స్ చేసింది. వివాహం జరిగి ఏడాది పూర్తి కావడంతో తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు విషయాలు వెల్లడించింది. "ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు. చైతుని పెళ్లి చేసుకున్నాక ఎన్నో చేయాలనుకున్నాను. హైదరాబాద్ మొత్తం చుట్టేయాలనుకున్నాను. కానీ కుదరలేదు. 2 సినిమాలతో బిజీ కావడం వల్ల నా కల నెరవేరలేదు. పెళ్లి తర్వాత దాదాపు 160 రోజులపాటు ఆ చిత్రాల షూటింగ్స్‌లో పాల్గొన్నాను. దాని కోసం ఎక్కువగా తమిళనాడులోనే ఉండాల్సి వచ్చింది. వివాహం తర్వాత నా భర్తను విడిచి ఉండాల్సిన రోజులు పెళ్లి తర్వాత వస్తాయని అస్సలు అనుకోలేదు" అని చెప్పింది. ఆ తర్వాత యాంకర్ తన వైవాహిక జీవితం గురించి ప్రశ్నించగా.."మనకు ఏదైనా ఒక విషయం నచ్చింది అంటే దానిని ఎలాగైనా సరే సాధిస్తాము. ఇక నచ్చకపోతే ఎంత సులభమైన పనైనా సరే కష్టంగా అనిపిస్తుంది" అని అన్నారు. శోభిత చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో మారడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. కాగా.. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృష కర్మ' మూవీ చేస్తున్నాడు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభించగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## 16 ఏళ్లకే హీరోయిన్‌గా ఇండస్ట్రీ హిట్.. ఆ ఒక్క కారణంతో సినిమాలకు దూరమైన బ్యూటీ!

16 ఏళ్ల వయసులో బాలివుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. తొలి సినిమాతోనే తిరుగులేని స్టార్ డమ్ తెచ్చుకుంది. 90వ దశకంలో ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసిన హీరోయిన్‌లలో రాగేశ్వరి లూంబా ఒకరు. ఉత్తరాధిన ఈ బ్యూటీకి ఒకప్పుడు ఓ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉండేది. తొలి సినిమాతోనే తిరుగులేని స్టార్ డమ్ తెచ్చుకుంది. అన్యపాండే తండ్రి చంకీపాండే హీరోగా నటించిన అంఖేన్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రాగేశ్వరి ఓ ఊపు ఊపింది. ఈ సినిమా అప్పట్లో క్రియేట్ చేసిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. ఆ ఏడాది రిలీజైన సినిమాల్లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 'మై ఖిలాడి తు అనారీ'లో నటించింది. ఈ సినిమా కూడా అప్పట్లో వండర్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సైఫ్ ప్రేయసిగా నటించిన ఈ బ్యూటీ అక్షయ్ కుమార్‌కు చెల్లెలిగా నటించింది. అంతేకాకుండా ఈ సినిమా తర్వాత.. ఈ బ్యూటీని చాలా మంది అక్షయ్ కుమార్ చెల్లెలిగానే గుర్తుపెట్టుకున్నారు. వీళ్లిద్దరి అన్న, చెల్లెలి కాంబినేషన్ కలిసింది అంత హిట్టయింది. హీరోయిన్‌గా మాత్రమే కాదు సింగర్‌గా కూడా ఒక ఊపు ఊపింది రాగేశ్వరి. 90లలో ఈ బ్యూటీ పాటలకు శ్రోతలు పిచ్చెక్కిపోయేవాళ్లు. తన గాత్రంతో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్నారు. అలాంటి స్టార్ డమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ సడెన్‌గా సినిమాలకు దూరమైపోయింది. 2000 సంవత్సరంలో, ఈ బ్యూటీకి పక్షవాతం వచ్చింది. ఎడమ భాగం పూర్తిగా కదలకుండా అయింది. కొంత కాలం చికిత్స తీసుకుని మళ్లీ మాములు స్థితికి వచ్చింది.

## 'చికిరి చికిరి' ఇండస్ట్రీ రికార్డ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నెక్ట్స్ ప్రాజెక్ట్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్స్, గ్లింప్స్ అదిరిపోగా.. ఈ మధ్య రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. ఈ క్రమంలో ఆడియన్స్‌కు థాంక్స్ చెప్తూ నోట్ షేర్ చేసింది మూవీ యూనిట్. 'మీకు థాంక్స్ చెప్పేందుకు మాటలు సరిపోవడం లేదు. చికిరి చికిరిపై మీరు కురిపించిన ప్రేమతో సెన్సేషన్ క్రియేట్ అయింది. 24 గంటల్లో హైయ్యెస్ట్ వ్యూడ్ ఇండియన్ సాంగ్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. 150 మిలియన్ ప్లస్ వ్యూస్, 1.8 మిలియన్ లైక్స్‌తో దూసుకుపోతుంది. యాపిల్ మ్యూజిక్, స్పాటిఫై, గ్లోబల్ యూట్యూబ్ చార్ట్స్‌లో టాప్‌గా నిలిచింది. మిలియన్‌కుపైగా రీల్స్, షాట్స్ 'చికిరి చికిరి' వైబ్‌ను సెలబ్రేట్ చేసుకున్నామని చెప్పేందుకు ఉదాహరణగా నిలిచాయి. ఈ రికార్డ్‌కు కారణమైన హీరోహీరోయిన్లు, నటీనటులు, టెక్నిషియన్లకు థాంక్స్' అంటూ చెప్పుకొచ్చారు నిర్మాత.

## ఇంటిమేట్ సీన్స్ ఒకే.. కానీ లిప్ లాక్ మాత్రం ఆ ఒక్కడికే ఇస్తా

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే పాపులారిటీ పెంచుకునే వారిలో కుషిత కల్లపు కూడా ఒకరు. 2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు అనే మూవీలో కనిపించింది. ఇక ఇటీవల 'చిరంజీవ'లో నటించిన ప్రేక్షకులను మెప్పించింది. త్వరలో '3 రోజేస్' అనే వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. మరికొన్ని గంటల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, కుషిత కల్లాపు ప్రమోషన్స్‌లో భాగంగా షాకింగ్ కామెంట్స్ చేసింది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా అని యాంకర్ ప్రశ్నించగా.. "ఇంటిమేట్ సీన్స్ అయితే ఓకే కానీ లిప్ టూ లిప్ కిస్ సీన్స్ మాత్రం చేయను. లిక్ లాక్ సీన్స్ చేయడానికి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరు. అలా అని కాదు కానీ నాకూడా అలా చేయడం ఇష్టం లేదు. యానిమల్ లో తృప్తి దిమ్రి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా..నేను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయను. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నా. నా మొదటి ముద్దు అయినా హగ్ అయినా నా భర్తకు మాత్రమే ఇస్తాను. ఈ విషయంలో రాజీ పడేది లేదు. సినిమా అవకాశాల కోసం ఎలా పడితే అలా నటించాలనే ఆలోచన నాకు లేదు" అని చెప్పింది. మరి కుషిత తన మాటకే కట్టుబడి ఉందా? '3 రోజెస్' కోసం రూల్స్ బ్రేక్ చేసిందా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. ఇక కుషిత కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ఇలా అన్న వారిని ఎంతోమందిని చూశామని.. ఇలాంటివి చెప్పిన వారే బోల్డ్ సీన్స్‌లో రెచ్చిపోతారని ట్రోల్ చేస్తున్నారు.




## బాలయ్యపై అభిమానంతో వాయిదా

హెచ్‌ఎన్‌జి సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ఉదయ్ శర్మ రచన,దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్ కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. అయితే డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు మేకర్స్. బాలకృష్ణ – బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తున్న 'అఖండ 2' ఇదే రోజున విడుదల కానుండటంతో.. మా సినిమా వల్ల ఎటువంటి చిన్నపాటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో మా సఃకుటుంబానాం చిత్రాన్ని డిసెంబర్ 19వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని ప్రకటించారు. అఖండ తాండవం చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని నిర్ణయాలు వ్యాపారం కోసం కాదు, ఎమోషన్స్ కోసం. అదేవిధంగా ఈ నిర్ణయం కూడా "జై బాలయ్య" అనే తెలుగువారి నినాదం కోసం అని చెప్పారు మేకర్స్.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,